తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం　సూర్యాపేట　యాద్రాద్రి భువనగిరి

శనివారం 13 డిసెంబర్ 2025 | పేజీలు : 8

Follow :






## బిక్షాటన చేస్తున్నా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ.,

**కోదాడ (జనంసాక్షి):**
సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. ముస్లింలకు పవిత్రమైన రోజు అయిన శుక్రవారం చలిలో వణుకుతూ మసీదుల వద్ద బిక్షాటన చేస్తున్న వృద్ధులకు, అనాధలకు దుప్పట్లను ను పంపిణీ చేశారు. సమాజంలో నిరక్షరాస్యులు, నిరుపేదలకు సహాయ, సహకారాలు అందిస్తూ అండగా నిలవాలని సంఘ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలేమియా, యస్ దాని, హసన్ జానీ, తిరుపతమ్మ, వీరబాబు, రాంబాబు, హుస్సేన్, శ్రీనివాసరావు, భ్రమరాంబ, రఘు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు..

**కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి**

**కోదాడ (జనంసాక్షి):**
కోదాడ మండలంలో 14వ తేదీ జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవని కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పోలీస్ కార్యాలయంలో మాట్లాడుతూ ?పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు పూర్తి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను బెదిరించడం, డబ్బు లేదా మద్యం పంపిణీ

మిగతా 10లో

# పొంచి ఉన్న ప్రమాదం




### అయ్యో! విద్యుత్ అధికారులు మీకు ఇది తగునా ?

- రోడ్డు పనుల కోసం బలితెగిస్తారా! తమరు ?
- ప్రమాదం జరగలేదు కదా! అంటూ నిర్లక్ష్యం చెప్తారా! స్వామి ?
- అన్నపరెడ్డిపల్లి పట్టణంలో సెల్ టవర్లపై విద్యుత్ సరఫరా ?
- ఇంత నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజానీకం ?

**అన్నపురెడ్డీపల్లి డిసెంబర్ 12 (జనంసాక్షి)** ప్రపంచంలో అతి ప్రమాదకరమైన సాధనం ఏది అంటే విద్యుత్ అంటారు. అందరూ అటువంటి విద్యుత్తు ను ప్రభుత్వం అన్ని రకాలగా కట్టడలు చేసుకుంటూ ప్రజలకి, వాహనాలకి యంత్రాలకి. అందుబాటులోకి తీసుకొస్తూ ఉంటారు. దీనిని సరఫరా చేసేందుకు ఓ శాఖను సైతం నియమించి రాష్ట్రం నుంచి మండలం వరకు వివిధ రకాల హోదాలు కలిగిన అధికారులు సైతం నియమించడం వారికి జీతభత్యాలు సైతం అందించటం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుంది. ఇటువంటి విధి నిర్వహణలో కొందరు అధికారులు నిర్లక్ష్యంతో అనేకమంది జంతు మానవులు సైతం బలవుతున్నారు. అభివృద్ధిలో భాగం గా అనేక రకాలుగా తూతూ మంత్రంగా వైర్లను నడిపి మనకేం కాదులే అన్న ధీమా వ్యక్తం ఉండటంతో అమాయకులు అటు వంటి వైర్లను ముట్టుకోవటం ప్రమాదం సంభవించడం వంటి సంఘటనలు అనేకం గా కనిపిస్తూనే ఉన్నప్పటికీ అధికారుల లో మాత్రం నిర్లక్ష్యం ద్వారానే మాత్రం మారటం లేదని చెప్పుకోవచ్చు. అభివృద్ధిలో భాగంగా విద్యుత్ వైర్లను ఏకంగా టెలిఫోన్ శాఖ సంబంధించిన టవర్లకు (ఇన్సులేటర్లు) విద్యుత్ నిరోధిక వస్తువులను అమర్చి నడిపించడం మండలంలోని సంచలనం సృష్టిస్తుంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి పట్టణంలో సెంట్రల్ లైటింగు మరియు రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి ఇందులో భాగంగా పట్టణంలోని 130 .11 కెవి విద్యుత్ స్తంభాలు రోడ్డున ఉండటంతో వాటిని వేరే ప్రదేశానికి తొలగించే పనిలో విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వ సెక్టార్ అయిన టెలికాం టవర్లను విద్యుత్ వైర్లు అమర్చి విద్యుత్ సరఫరా చేయటం ప్రజలకు శాపంగా మారింది ఇటువంటి దానిపై జనం సాక్షి ప్రజా ప్రతినిధి చరవాణి ద్వారా సమాచారం తెలుసుకునేందుకు సిబ్బందిని సంప్రదించగా ప్రమాదం జరగలేదు కదా! జరిగినప్పుడు చూద్దాంలే అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పటం యావత్తు నియోజకవర్గంలో సంచన సృష్టిస్తుంది. అది భయంకరమైన సాధనలో ఒకటైన విద్యుత్తును కట్టడి చేయటంలో అనేక ఇబ్బందులు గురికావడమే కాకుండా మరణాలు సైతం సంబంధించిన అధికారులు తీర్మాత్రం మార్చుకోవటం లేదని పట్టణం వాసులు అధికారులు పై మండిపడుతున్నారు.

ఇట్టి విషయంపై అన్నపరెడ్డి పల్లి కరెంట్ కార్యాలయం ఏఈ తరుణ్ ను చరవని ద్వారా వివరణ కోరగా కరెంటు సరఫరా అవుతున్న మాట వాస్తవమేనని అయినప్పటి కీ అటువంటి పనులు చేయించిన ఆర్ అండ్ బి శాఖ అధికారులను మీరు వివరణ కోరాలని అంతేకాకుండా టవర్ల పై ఇన్సులేటర్లను అమిర్చామని వాటి వల్ల కరెంటు సరఫరా కాదని ప్రమాదం ఏదీ జరగలేదు కదా! ఎందుకు మీరు తొందరపడుతున్నారో తెలియటం లేదని నియంత్రించే పనుల్లో మేమున్నాము ఏదన్నా జరిగితే మాకు తెలియజేయండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పటం సంచలనం సృష్టిస్తుంది.

## 13న మండలంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి ఎన్నికల ప్రచారం




**కల్లూరు డిసెంబర్ 12(జనంసాక్షి)..**
ఈనెల 17వ తేదీన మూడో విడత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచులుగా పోటీ చేసిన అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ 13వ తేదీ శనివారం మండలంలోని పలు పంచాయతీలలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు పాల్గొంటున్నట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి తెలిపారు. కల్లూరు మండల పరిధిలోనిముచ్చవరంలో గ్రామంలో ఉదయం 9గంటలకు ఎన్నికల ప్రచారం ప్రారంభించి తదుపరి ఓబుల్రావుబంజర్ 10:00-యజ్ఞనారాయణపురం 11:00 - లింగాల-12:00యర్రబోయునపల్లి- ఒంటిగంటకు అనంతరంచెన్నూరు- 2...30 గంటలకు ప్రచారం ప్రారంభమై పెద్దకోరికొండి- వెన్నవల్లి-తాళ్లూరి వెంకటాపురం పోచవరంచిన్నకోరుకొండి- చంద్రుపట్ల-రఘున్నధగూడెం తదితర గ్రామాల్లో రాత్రి పది గంటల వరకు ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు. కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భద్రాచలంలో కాంగ్రెస్ హవా

**భద్రాచలం డిసెంబర్ 11 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక ఎన్నికల ఫలితాలలో మొత్తం 20 వార్డులకు గాను 17 స్థానాలలో ఫలితాలు వెల్లడించగా అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ 12 వార్డు సభ్యులు విజయం సాధించారు. 3 వార్డు స్థానాలకు బిఆర్ఎస్ కూటమి అభ్యర్థులు గెలుపొందగా 1 స్థానం తెలుగుదేశం పార్టీ,1 ఇండిపెండెంట్ అభ్యర్థి కైవసం చేసుకున్నాయి. మిగిలిన మూడు వార్డు స్థానాలకు ఫలితాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యే కలిసిన.. సర్పంచ్ ఉప సర్పంచ్‌లు



**మణుగూరు, డిసెంబర్ 12 (జనంసాక్షి):** మణుగూరు మండలం లోని సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీలో నిన్న జరిగిన ఎన్నికలలో గెలిచిన సర్పంచ్ కలబోయిన మాధవరావు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని శుక్రవారం ప్రజా భవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి సుపరిపాలన అందించాలని వారికి సూచించారు.ఎలాంటి ఇబ్బందులున్నా తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు,సీనియర్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, సామా శ్రీనివాసరెడ్డి, ఎస్ గణేష్ రెడ్డి, ఎ ఎం చారీ,బొజ్జా త్రిమూర్తులు, ఎండీ యాకూబ్ అలీ, బుర్ర సదానందం, నీలకంఠేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, మహిళా కమిటీ సభ్యులు ఆముదాల సరస్వతి, వేముల స్వరూప, మంగమ్మ, దేవి, మౌనిక, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

## జాతీయ పురస్కారం అందుకుంటున్న పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య

- స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు మూడు జాతీయ పురస్కారాలు..
- పురస్కారాలు అందుకున్న పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య..
- సర్వత్రా అభినందనల వెల్లువ



**ఖమ్మం, డిసెంబర్ 12, (జనంసాక్షి) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కు మూడు జాతీయ పురస్కారాలు లభించాయి. హైదరాబాద్ హైటెక్స్ లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ శుక్రవారం నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో -2025 పురస్కారాల ప్రధానోత్సవాల కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఎక్సలెన్సీ పురస్కారం, ట్రయిల్ బ్లేజర్ పురస్కారం, పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు బెస్ట్ ఎడ్యుకేషన్ నిస్ట్ పురస్కారం లభించాయి.ప్రముఖ బాలీవుడ్ నటుడు , వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆశిష్ విద్యార్థి చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. 13 ఏళ్లుగా పాఠశాల విద్యార్థులను ఆటపాటలతో , సృజనాత్మకతతో తీర్చిదిద్దుతున్నందుకు గాను , పాఠశాలలో విద్యార్థులకు పలు విద్యా వనరులతో విద్యా బోధన అందిస్తున్నందుకు గాను, చిన్నారుల విద్య పట్ల అంకితభావంతో కృషి చేస్తున్నందుకు గాను ఈ జాతీయ పురస్కారాలు లభించాయి. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పురస్కారంతోపాటు , కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు ఉత్తమ విద్యాసంస్థ నిర్వాకునిగా పురస్కారం అందుకున్నందుకు పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రులు, పలు విద్యాసంస్థల కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండమల్లేపల్లి గ్రామ మొదటి వార్డు అభ్యర్థి బూడిద మంజుల మల్లేష్ యాదవ్ మాజీ జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మతో కలిసి శుక్రవారం మొదటి వార్డులో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ గౌను గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇంకా మూడు సంవత్సరాలు అధికారంలో ఉంటున్నందున ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో మొదటి వార్డులో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు కావలసిన అన్ని మౌలిక సౌకర్యాలను నెరవేరుస్తానన్నారు. వారివెంట మహిళలు, గ్రామ ప్రజలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు. **జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# పొత్తు ధర్మం పేరుతో సిపిఐ పార్టీని మోసం చేసిన కాంగ్రెస్

- కాంగ్రెస్ పార్టీ చెప్పేదొకటి చేసేదొకటి
- కాంగ్రెస్ పార్టీని ,అడుగడుగునా ఎండకడతాం




**మణుగూరు, డిసెంబర్ 12 (జనంసాక్షి):** ఏరు దాటే వరకు ఓడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న సామెత తలపిస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అడుగడుగునా అవమానించి నాయకులను దెబ్బతీసిందని సిపిఐ జిల్లా సమితి సభ్యులు సమితి సింగారం ఇన్చార్జ్ జంగం మోహన్ రావు అన్నారు. శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు... గత అసెంబ్లీ ఎన్నికలలో సిపిఐ పార్టీతో పొత్తు పెట్టుకుని గెలిచిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మరిచారు. అధికార పార్టీ అహంకార ధోరణితో కన్నతల్లి లాంటి కమ్యూనిస్టు పార్టీని చులకన చేసి మాట్లాడుతూ మీ పార్టీ ఎంత మీ లెక్కెంత అంటూ అవమానకర మాటలతో ఇబ్బందులకు గురి చేసారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పొత్తు ధర్మం పాటించిందని, కాంగ్రెస్ పార్టీ దాన్ని విస్మరించి సిపిఐ పార్టీని దెబ్బ తీయాలని చూసిందని దీనిని కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుంధని అన్నారు.

**సిపిఐ పార్టీ మద్దతు:**

కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టు పార్టీ మద్దతు ఇచ్చి వెన్నంటే ఉండి గెలిపిస్తోంది.కమ్యూనిస్టు కార్యకర్తలు ఎంతో శ్రమించి ఎమ్మెల్యే ఎలక్షన్లలో నిద్రాహారాలు మానీ మా అన్న, మా నాయకుడు అంటూ రెక్కలు ముక్కలు చేసుకుని ఎమ్మెల్యేని గెలిపిస్తే ఎమ్మెల్యే సిపిఐ పార్టీని నాయకులను కార్యకర్తలను అడుగడుగున అవమాన పరుస్తూ పార్టీని నాయకులను కించపరిచేలా మాట్లాడుతున్నారని, ఇది చాలా దుర్మార్గ మైన చర్యగా భావిస్తున్నారు. ఎంపీ ఎలక్షన్లలో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రమించి గెలిపించారని అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తు కుదుర్చుకోవాలని గతంలో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పొత్తులో భాగంగా స్థానిక సంస్థల్లో కూడా కలిసి పని చేయాలని పార్టీ నిర్ణయం మేరకు ఇరు పార్టీలు కూర్చొని చర్చించుకోవడం జరిగింది. మాట తప్పి మోసం చేస్తున్నారని సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ అండగా నిలిచిందన్నారు. ఆదుకున్న వారిని అవమానిస్తూ ఇప్పుడు గెలిచామని సంబరపడుతున్నారు కానీ ప్రజలు ఇవన్నీ గమనిస్తూనే ఉన్నారు. చివరకు వార్డుల దగ్గర కూడా ఎమ్మెల్యే అంత పట్టు పట్టి చేయడం కరెక్ట్ కాదని, చివరకు కమ్యూనిస్టు పార్టీ ఉనికి లేకుండా చేయాలని చూడడం దుర్మార్గం అన్నారు. ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా జడ్పిటిసిలుగా ఎంపీపీలుగా సొసైటీలుగా గెలిపించుకున్న సత్తా సిపిఐ పార్టీలని ఉందని అలాంటి పార్టీ ఉనికినే లేకుండా చేయాలని చూడడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగదన్నారు.

**అసలేం జరిగింది:**

మణుగూరు మండలంలో 14 పంచాయితీలు ఉండగా 7 పంచాయతీలు ఇవ్వాలని ముందుగా అడగడం జరిగింది. దానిలో ఐదు పంచాయతీలలో ఒక పంచాయతీ మాకు ఇవ్వాలని కాంగ్రెస్ వారు అడగారూ. దమ్మక్కపేట పంచాయతీ అక్కడ నాయకులతో మాట్లాడి వారికి కేటాయించడం జరిగింది. మిగిలిన నాలుగు పంచాయతీలు సిపిఐ కి ఇవ్వాలని అడగగా కేవలం సాంబాయిగూడెం పంచాయతీ రామనూజవరం పంచాయతీ రెండే ఇస్తామని మిగిలిన 12 పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని చెప్పడం జరిగింది. మిగిలిన పంచాయతీలలో మాకు కొన్ని వార్డు కావాలని అడగగా ఇస్తామని చెప్పారు. పొత్తు కుదిరి సర్పంచులు పోటీ చేసే దగ్గర సిపిఐ గెలిస్తే కాంగ్రెస్ ఉపసర్పంచ్ ఇవ్వాలని సిపిఐ సర్పంచ్ దగ్గర కాంగ్రెస్ వారు గెలిస్తే వారికి ఉప సర్పంచ్ ఇచ్చే విధంగా ఇరువురు అంగీకారం జరిగింది.మణుగూరు సమితి సింగారం మేజర్ పంచాయతీలో 7 వార్డులు పోటీ చేస్తామని చెప్పగా వారు ఒక వార్డు ఇస్తామన్నారు. చివరకు నాలుగు వార్డులు 1,9,10,12 సీపీఐ కి ఇవ్వాలని అడిగాం దానిలో వారు రెండు ఇస్తామని రెండు కుదరదని చెప్పారు. నాలుగు పోటీ చేయడం జరిగింది.. కూనవరం పంచాయతీలో 16 వార్డులకు గాను 4 వార్డులు ఇవ్వాలని, గుట్ట మల్లారం పంచాయతీలో వార్డులు రెండు ఇవ్వాలని ముత్యాలమ్మ నగర్ పంచాయతీలో ఒక వార్డు ఇవ్వాలని నామినేషన్లు వేయడం జరిగింది. ముత్యాలమ్మ నగర్ పంచాయతీలో సిపిఐ కి ఒక వార్డ్ మెంబర్ ఇవ్వమంటే ఇవ్వడం కుదరదని చెప్పడంతో వారు సొంతంగా నామినేషన్ వేసుకోవడం జరిగింది.

గుట్ట మల్లారం పంచాయతీలో సర్పంచ్ రెండు వార్డులో పోటీ చేసాం కాంగ్రెస్ వారు ఒకటి కావాలని కోరడంతో సర్పంచ్ విత్డ్రాయి ఒక వార్డు పోటీ చేయడం జరిగింది.

కూనవరం గ్రామపంచాయతీలో 16 వార్డులకు గాను సర్పంచ్ నాలుగు వార్డులకు సిపిఐ పోటీ చేసింది కాంగ్రెస్ వారు చెప్పడంతో సర్పంచ్ విత్ డ్రా చేసుకొని నాలుగు. వార్డులలో సిపిఐ పోటీలో నిలబడింది . ఉన్న నాలుగింట్లో కూడా 1, 10 వ వార్డులలో విత్ డ్రా చేసుకోవాలని ఒత్తిడి చేశారు. ప్రచారం ఎవరు చేస్తున్నారు ఎందుకు చేస్తున్నారంటూ కూడా వారిపై ఒత్తిడి తీసుకురావడం జరిగింది.

సమితి సింగారం 4 వార్డులలో సిపిఐ,12 వార్డు మెంబర్ లు కాంగ్రెస్ కు ఓకే అని చెప్పి వెళ్లి , నామినేషన్ వేసిన వార్డు మెంబర్లు విత్ డ్రా చేయమంటే టైం సరిపోలేదని రేపటినుండి ప్రచారం చేయమని చెప్పి, నాలుగు వార్డులలో కాంగ్రెస్ నిలబెట్టడం జరిగింది. ఏమైందని అడిగితే ఇప్పుడు మా అభ్యర్థులు విత్ డ్రా చేసుకోవడం బాగోదు. కాబట్టి ఫ్రెండ్లీ కాంటెస్ట్ అంటూ 1 , 10 వార్డు చేద్దామని చెప్పి, ఎమ్మెల్యే దగ్గరుండి స్వయాన వార్డుల్లో తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ రెండు వార్డుల్లో గెలిపించుకోవడానికి ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఒక్క వార్డు గెలిచిన పంచాయతీలలో సిపిఐ ఉపసర్పంచ్ కేటాయిస్తామని చెప్పి మాట విస్మరించారు. సమితి సింగారంలో రెండు వార్డులు గెలిచిన సిపిఐ కి ఉపసర్పంచ్ ఇవ్వకుండా అధికార పార్టీకే ఉపసర్పంచ్ ఇచ్చి సిపిఐ పార్టీ నాయకులను మోసం చేశారు. కూనవరం లో రెండు పంచాయతీలు గెలిచిన సిపిఐ పార్టీకి ఉపసర్పంచ్ ఇవ్వలేదని, ఇలా అడుగడుగునా కమ్యూనిస్టు పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అవమాన పరుస్తూ ఆటంకాలు సృష్టిస్తూ ఇబ్బందులు గురి చేశారు. అధికార పార్టీ చేసే అన్ని కార్యక్రమాలను విధానాలను ప్రజలు, సిపిఐ గమనిస్తుందని ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్దీవిస్తామని వారు హెచ్చరించారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సమితి సింగారం ఇన్చార్జ్ జంగ0 మోహన్ రావు, మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, జిల్లా గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం, మండల కార్యదర్శి గడ్డ వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, వజ్జా వెంకటేశ్వర్లు అదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## గోనెల వెంకటనారాయణకు ఘన నివాళులు



**టేకులపల్లి, డిసెంబర్ 11(జనంసాక్షి):** సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ బేతంపూడి సొసైటీ అధ్యక్షులు స్వర్గీయ క్రీ.శే. గోనెల వెంకట నారాయణ 35వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సతీమణి గోనెల విజయలక్ష్మి, మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్,కూతురు అరుణ,కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నేతలు బండ్ల రజిని శ్రీనివాస్,ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ఎస్.కె జానీ, అభిమాన నాయకులు మాలపోలు జయరాజు, రాసమల్ల నరసయ్య,ఉండేటి ఇర్మియ, కుమ్మరి గురవయ్య, ఉండేటి చెన్నయ్య, గుండా రవీందర్ రెడ్డి, మాలోతు చందులాల్ నాయక్ తదితర నాయకులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు.

## గొల్లపూడి రాంప్రసాద్‌కు పితృవియోగం



**ఖమ్మం, (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత గొల్లపూడి రాంప్రసాద్ తండ్రి గొల్లపూడి నరసింహారావు(59) శుక్రవారం స్వర్గస్తులయ్యారు. ఆయన మృతదేహాన్ని గోపాల పురంలోని స్వగృహంలో ఉంచ ˇగా నలుగురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుమారులు గొల్లపూడి రాంప్రసాద్, గొల్లపూడి సతీష్ ను ఓదార్చి ధైర్యం చెప్పారు. నివాళి అర్పించిన వారిలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవికిరణ్, సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, మాజీ సుడా



చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ కూరాకుల వలరాజు, బిఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, నాయకులు గొల్లపూడి హరికృష్ణ, వంకుడోతు సురేష్, మోరంపూడి సాయి,అశోక్, మోహన్ , సిపిఎం నాయకులు ఎంఏ జబ్బర్, షేక్ మీరా, జక్కంపూడి కృష్ణ తదితరులు ఉన్నారు.



## కాలబైరవునికి ప్రత్యేక పూజలు

**సూర్యాపేట (జనంసాక్షి):** కాలబైరవ అష్టమి సందర్భంగా చివ్వెంల మండలం ఉంద్రుగొండ గుట్టలోని గంగ మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలోని పురాతన శ్రీకాలబైరవ విగ్రహానికి శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు.అనంతరం హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్.ప్రసాద్,ఉయ్యాల సోమయ్య, గుణగంటి వంశీధర్,కుంట్ల ధర్మార్జున్, అఖిల్ రెడ్డి,దాసరి కిరణ్ ,పల్స సైదులు, శ్రీరంగం నరసింహారావు,శ్రీశైలం, పోతుగంటి వెంకటా చారి, మధు,బిక్షం,సోలిపురం రవిచంద్ర,సంతోష్, తిరుమలమ్మ ,జ్యోతి,మల్లమ్మ, శశిరేఖ ,భవాని, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మదారిగూడెంలో బిఆర్ఎస్ ప్రచారానికి

### ప్రజల నుంచి ఆత్మీయ స్వాగతం..



**హాలియా, డిసెంబర్ 12 జనంసాక్షి:** అనుముల మండలం మదారిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సౌజన్య శివ చెన్నారెడ్డికు మద్దతుగా జరిగిన ఎన్నికల ప్రచారంలో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పాక్స్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆవుల సుమతి పురుషోత్తం, గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్ము సైదులు, గ్రామ నాయకులు ఆవుల వెంకటయ్య, ఆవుల సైదయ్య, మున్నా, ఆవుల శ్రీనివాస్, రిక్కల అచ్చిరెడ్డి, రసూల్, ఫకీర్, ఆఫ్జల్, జానీ, ఖాజా, రావుల శ్రీనివాస్, సతీష్, అయ్యూబ్, రాజు, ఆవుల జనార్దన్, చల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**మేళ్లచెరువు, డిసెంబర్ 12 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ముస్లిం బజార్ లోనీ మర్కస్ మసీద్ సంబంధించి షేక్ జానీ, అతని అనుచరులు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి మేళ్లచెరువు మాజీ సర్పంచ్ పందిళ్ళపల్లి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 10 నుండి 15 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరి పార్టీ కండువా కప్పున్నారు. ఈ సందర్భంగా మర్కస్ మసీద్ జానీ మాట్లాడుతూ త్వరలో జరగబోయే సర్పంచ్ ఎలక్షన్స్ లో భాగంగా సర్పంచ్ అభ్యర్థిని బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. మేళ్లచెరువు గ్రామ అభివృద్ధి విద్యావంతులైన పద్మావతి శ్రీనివాసరెడ్డి దంపతులతోనే సాధ్యమని అన్నారు. విద్యావంతులను ఎన్నుకోవాలని, సర్పంచ్ పదవి సేవగా పద్మావతి శ్రీనివాసరెడ్డి దంపతులు భావిస్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా ప్రజల మనసుల్లో నుండి చెరిగిపోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామాలు

**❑ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మండల అధ్యక్షుడు తొగరు రమేష్**



మునగాల, డిసెంబర్12(జనంసాక్షి): పది సంవత్సరాల కెసిఆర్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో గణనీయమైన అభివృద్ధి సాధించి గ్రామ స్వరాజ్యం వెల్లివిరిసిందని, 60 ఏళ్లలో జరగని అభివృద్ధి పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిందని, గ్రామీణపల్లెలు, తాండాలు, కాలనీలు, మహానగరాల వరకు అన్ని రంగాలలో కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టించిందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మునగాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వేటనాగలక్ష్మి శివాజీ దంపతులతో పాటు, పార్టీమండల నాయకులతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికల సందర్భంగా 6 గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజల్ని నమ్మించి మోసంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సారధ్యంలోని రేవంత్ ప్రభుత్వం నేటి వరకు ఏఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేసిందని, గ్రామీణ పల్లెల్లో గత రెండు సంవత్సరాలుగా పరిపాలన స్తంభించి పల్లెల్లో అభివృద్ధి పడకేసిందని, కనీసం డ్రైనేజీ గుంటల్లో, మురుకు కాలవల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే నాథుడు లేక ,వీధిలైట్లు పారిశుద్ధ్య చర్యలు మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన లేక పల్లె జనం అల్లాడుతున్నారని,ప్రతి వీధిలో వీధిలైట్లు నిరంతరం మురుగునీటి కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, ప్రతి గ్రామానికి వన నర్సరీ, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాగణం ఏర్పాటు, క్లస్టర్ల వారీగా రైతుల కోసం రైతు వేదికల ఏర్పాటు, పచ్చదనం పెంచేందుకు వనమహోత్సవంలో చెట్లు నాటడం, గ్రామంలోని రోడ్లన్నీ సీసీ రోడ్డు గా మార్చడం, డ్రైనేజీ కాలువల నిర్మాణం, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీరు పంపిణీ, మిషన్ కాకతీయ పథకంతో చెరువుల్లో మట్టి తొలగించి చెరువు నీటిసామర్థ్యం పెంచడం, ఇలా అనేక సంక్షేమ పథకాలతో గ్రామ స్వరాజ్యం దిశగా పల్లెలు అభివృద్ధి దశలో ముందుకుసాగుతూ దేశస్థాయిలో ఎన్నో విశిష్టమైన అవార్డులు అందుకొని దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా మన బాపు కెసిఆర్ పరిపాలన ఉన్నదని, కావున ప్రజలందరూ మరొకసారి నాటి కేసిఆర్ ప్రజారంజక పరిపాలనకు మద్దతు తెలుపుతూ, ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మరియు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, ఎల్. పి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటాం

### మాజీ జెడ్పిటిసి కొనగండ్ల

**చంద్రుగొండ, డిసెంబర్ 12( జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంటుందని మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి అన్నారు. చంద్రుగొండలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ టిడిపి సిపిఎం పార్టీ బలపరిచిన సోలం రజనీకుమారి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారా బాబు, నరుకుళ్ళ సత్యనారాయణ, సూరా వెంకటేశ్వర్లు, సంకా కృపాకర్, నరుకుల్ల వాసు, చాపల మడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మండలంలో కాంగ్రెస్ హవా

- ఉనికి చాటిన తెలుగుదేశం
- సిపిఎం టిఆర్ఎస్ కూటమికి 6 పంచాయతీలు
- ఫలించిన మల్లునందిని కృషి







**మధిర, డిసెంబర్ 12 (జనంసాక్షి,):** తొలివిడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల హవా కొనసాగింది. 27 గ్రామ పంచాయతీలలో సైదిలిపురం సిద్ధినేనిగూడెం పంచాయతీలు కాంగ్రెస్ పక్షాన ఏకగ్రీవం కాగా మిగిలిన 25 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. రాజకీయ పార్టీల గుర్తులు లేకుండా నిర్వహించిన ఎన్నికల్లో ప్రత్యక్షంగానే అధికార ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ టిఆర్ఎస్ తో పాటు రెండు వామపక్ష పార్టీలు తెలుగుదేశం బిజెపి జనసేన తమ అభ్యర్థులను బరిలో నిలిపాయి. రిజర్వేషన్ల ప్రాతిపదికన గ్రామాలలో అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్న ఆలోచనలో కొంతమంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే సర్పంచ్ రెబల్ అభ్యర్థులుగా పోటీ చేయడంతో పరోక్షంగా టిఆర్ఎస్ పార్టీకి వార్డులు, సర్పంచ్ అభ్యర్థుల గెలుపు ఓటమిపై ప్రభావం చూపింది. కాగా గ్రామాల్లో పట్టున్న కాంగ్రెస్ నాయకులు రిజర్వేషన్లు తమకు సానుకూలంగా లేకపోయినప్పటికీ తమ అనుచరులను అభ్యర్థులుగా నిలిపి వారిని గెలిపించేందుకు సాయ శక్తుల కృషి చేయడం జరిగిందని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క ప్రచారం నాయకుల సమన్వయం పార్టీ అభ్యర్థుల గెలుపుకు దోహదపడిందని చెప్పవచ్చు. ఖమ్మంపాడు మాటూరుపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయగా, మాటూరుపేట సర్పంచ్ గా చిలువేరు పూర్ణమ్మ 774 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షం సిపిఐ పోటీ చేసిన మల్లారం కాజీ పురం రెండు స్థానాలను ఆ పార్టీ కోల్పోగా, మల్లారం సిపిఎం పార్టీకి, ఖాజీపురం కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా ఉన్న మాజీ ఉపసర్పంచ్ ఆయేషా కమల్ గెల్చుకున్నారు. అల్లినగరం పంచాయతీని కాంగ్రెస్ పార్టీ మద్దతుతో తెలుగుదేశం పార్టీ గెలుచుకొని ఉనికిని చాటుకుంది. బిజెపి పార్టీ బయ్యారం గ్రామంలో నాలుగు వార్డులను మాత్రమే గెలుచుకోగా, జనసేన మాటూరు గ్రామం లో ఒక వార్డుకు మాత్రం పరిమితమైంది. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మండల కమిటీ అధ్యక్షుడు జవ్వాజీ ఆనందరావు (రేణుక వర్గం) నాయకత్వంలో ఇల్లూరు గ్రామపంచాయతీ ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మండలంలో పెద్ద గ్రామ పంచాయతీగా ఉన్న సిరిపురం లో ఉత్కంఠ పోరుకు కొనసాగింది. వంగవీడు గ్రామంలో 3 ఓట్లతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచినట్లు అధికారులు ప్రకటించగా రీకౌంటింగ్ కు కాంగ్రెస్ కోరింది. రీకౌంటింగ్ లో రెండు ఓట్ల మెజార్టీ రావడంతో తిరిగి మరో రీ కౌంటింగ్ చేయాలని కాంగ్రెస్ పట్టు పట్టడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరికి కాంగ్రెస్ అభ్యర్థి నాలుగు ఓట్ల మెజార్టీతో వంగవీడులో గెలుపొందారు.

మొత్తం 27 పంచాయతీల్లో కాంగ్రెస్ 18 టిడిపి 1 సిపిఎం 1 టిఆర్ఎస్ 6 గెలుచుకోగా సిరిపురం ఫలితం తేరాల్సి ఉంది.

**మధిర మండలంలో గెలిచిన సర్పంచ్ ల వివరాలు**

1. సోమా అనురాధ బిదేశినేని పాలెం (కాంగ్రెస్)
2. వెంకటాపురం బిపరుచూరి హరినాథ్ (కాంగ్రెస్)
3. బయ్యారం బిచిలకబత్తిని కళ్యాణ్ చక్రవర్తి (కాంగ్రెస్)
4. రామచంద్రాపురంబి మేదరమెట్ల లీల (కాంగ్రెస్)
5. తొండల గోపవరంబి కన్నా సాహెబ్ (కాంగ్రెస్)
6. కృష్ణాపురం బిభూక్యా నాగేశ్వరరావు (కాంగ్రెస్)
7. నక్కలగరుబు బిసంపసాల రామకృష్ణ (కాంగ్రెస్)
8. మాటూరు పేట బిచిలివేరు పూర్ణమ్మ (కాంగ్రెస్)
9. మహదేవపురం బివాసిరెడ్డి నాగేశ్వరావు (బిఆర్ఎస్)
10. అల్లీ నగరంబి ఆవుల కృష్ణకుమారి (టిడిపి)
11. ఇల్లూరు బిచేకూరి ఆదిలక్ష్మి (రేణుక వర్గం)
12. మల్లారంబి మందడపు లక్ష్మి (సిపిఎం)
13. కాజీపురంబి షేక్ ఆయేషా కమల్ (కాంగ్రెస్)
14. చిలుకూరుబి కొంకిమళ్ళ సునీల్ (కాంగ్రెస్)
15. ఖమ్మంపాడు బిబట్ట అంజన బాబు (కాంగ్రెస్)
16. వంగవీడు బిసిద్దిపోగు ప్రసాద్ (కాంగ్రెస్)
17. జాలిముడిబి శీలం కోటేశ్వరి (బిఆర్ఎస్)
18. రొంపిమల్ల బిబాజినేని మల్లేశ్వరి (బిఆర్ఎస్)
19. ఆత్కూర్బి ఖమ్మం పాటి స్వాతి (బిఆర్ఎస్)
20. రాయపట్నంబి కంచం గోపి (బిఆర్ఎస్)
21. మాటూరుబి రాయబారపు పుల్లారావు (బిఆర్ఎస్)
22. నిదానపురం వెంపటి రత్నకుమారి (కాంగ్రెస్)
23. దెందుకూరు పగిడిపల్లి శ్రీనివాసరావు (కాంగ్రెస్)
24. నాగవరప్పాడు భీమనబోయిన ఈశ్వరమ్మ (కాంగ్రెస్)
25. సైదలిపురం, నెల్లూరు ధనలక్ష్మి (కాంగ్రెస్ ఏకగ్రీవం)
26. మర్లపాడుబి వేల్పుల వెంకటరావమ్మ (కాంగ్రెస్ ఏకగ్రీవం.)
27. సిరిపురంబిదుంపా పద్మ ( కాంగ్రెస్ )

### సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డికి

# అపూర్వ ప్రజాదరణ

**ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా**

**జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేయాలనే పట్టుదల**

**పసునూరి యుగేందర్ రెడ్డికి జై కొడుతున్న సమస్త ప్రజానీకం**

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి):** అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డికి ప్రజల్లో అపూర్వ ఆదరణ అందుతోంది. ఏ నోట విన్నా ఎంత పోటీ ఉన్నా సర్పంచుగా పసునూరి యుగేందర్ రెడ్డి గెలుస్తారని ఆయన పేరు బలంగా వినిపిస్తోంది. నిజాన్ని నిర్భయంగా చెప్పడం, గ్రామంలో ప్రజలకు అనేక సేవలు చేయడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి గ్రామంలోని పలు వార్డులలో వార్డు సభ్యులతో కలిసి అయన విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కొండమల్లేపల్లి గ్రామానికి అభివృద్ధితో పాటు పలు సామాజిక సేవలు అందించానని అన్నారు. గ్రామానికి సేవ చేయటానికే తప్ప సంపాదించుకోవడానికి రాలేదని అన్నారు. జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేయడంలో ఎంతో సంతృప్తి లభిస్తుందని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి సర్పంచుగా గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను మనస్ఫూర్తిగా నెరవేరుస్తానన్నారు ఎమ్మెల్యే బాలు నాయక్



సహకారంతో అభివృద్ధిలో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. కొండమల్లేపల్లి గ్రామంలో ఉన్న సమస్యలను ఇప్పటికే గుర్తించానని గెలిచిన రెండో రోజు నుండే సమస్యల పరిష్కారానికి ముందుకెళ్తానన్నారు. ప్రజలందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును టీవీ రిమోట్ గుర్తుపై వేసి అఖండ విజయం అందించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. వారి ప్రచార కార్యక్రమంలో మహిళలు, యువత, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16 నుండి శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాసోత్సవాలు

**నేరేడుచర్ల డిసెంబర్ 12( జనంసాక్షి) :** నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 16 నుండి ధనుర్మాస ఉత్సవాలను అత్యంత వైభవంగా సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ శుక్రవారం తెలిపారు. ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి జనవరి 12 వరకు ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ప్రతినిత్యం ఉదయం 5 గంటలకు ధనుర్మాస పూజలతో పాటు తిరుప్పావై పఠణం, శ్రీ హను మత్ సుదర్శన నరసింహ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ యజ్ఞంలో కుటుంబ యజమాని జన్మ నక్షత్రం కానీ నామ నక్షత్రం రోజున పాల్గొనవచ్చని సూచించారు, ఈనెల 30 న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనము, జనవరి 2 న శు క్రవారం మహిళలచే సామూహిక కుంకుమార్చనలు, జనవరి 11న



కుడారై పాయసం నివేదన, జనవరి 14న శ్రీ గోదా రంఘ నాయకుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కోదండ రాముడి, గోదారంఘ నాయకల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపించండి

**పంచాయతీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా : బండి వాణి**



**కల్లూరు డిసెంబర్ 12(జనంసాక్షి)** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీస్సులతో చంద్రుపట్ల గ్రామసర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని బండి వాణి గ్రామంలో ఇంటింటి ప్రచారం విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు రాజకీయంగా అవకాశం కల్పించేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో నిలబెట్టడం జరిగిందన్నారు. ప్రజలు తనను ఆదరించి గెలిపించినట్లయితే మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి, సహకారంతో చంద్రుపట్ల పంచాయతీ సమగ్ర అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థిని బండి వాణి తెలిపారు. తాను సర్పంచ్ గా గెలిస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరించారు. రైతుల పంట పొలాలకు వెళ్లేందుకు ఆయకట్టు రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు మొగళ్లకుంట చెరువుకట్టపై రహదారి నిర్మాణం తక్షణమే చేపడతానని తెలిపారు. పేదల సొంతింటి కలలను సాకారం చేసేందుకు ప్రతి పేద కుటుంబానికి రెండవ విడతలో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి, సహకారంతో ఇందిరమ్మ గృహాలు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని సామాజిక వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు నిరుపేదలకు అందించటమే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని చెప్పారు. ప్రజలు తనను ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఆశీర్వదించి ఓటు వేయండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను

❍సర్పంచ్ అభ్యర్థి ఆదిరాల సుమలత రమేష్ కుమార్



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆదిరాల సుమలత రమేష్ కుమార్ గెలుపే లక్ష్యంగా పదిమంది వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, వృద్ధులు, యువత, ఓటర్లతో కలిసి సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. శుక్రవారం గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గ్రామంలోని మహిళలు, అన్ని వర్గాల ప్రజలు యువత ఆదిరాల సుమలత రమేష్ కుమార్ ప్రచారంలో పాల్గొంటూ ఆదరిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఆదిరాల సుమలత రమేష్ కుమార్ మాట్లాడుతూ గుమ్మడవల్లి గ్రామం లోని అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. గెలుపొందగానే గ్రామంలోని సమస్యలు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తానని అన్నారు. అధికార పార్టీ అభ్యర్థి సర్పంచ్ అయితే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ, సిసి రోడ్లు, విద్యుత్ దీపాలు, త్రాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తే గుమ్మడవల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తానని ప్రజల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని అన్నారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ సేవకుడిగా పని చేస్తూ అభివృద్ధి బాటలో ముందుంటానని అన్నారు. నేను ఇస్తున్న హామీలు పూర్తిగా నెరవేరుస్తానని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలోని మహిళలు వివిధ సంఘాల నాయకులు, యువత నా గెలుపుకు ముందుకు వచ్చి స్వాగతిస్తున్నందుకు పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మీ ఇంట్లో కొడుకుగా నన్ను ఆదరించి అధిక మెజార్టీతో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గుమ్మడవల్లి గ్రామ ప్రజలను వేడుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చనబోయిన యాదయ్య, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, వార్డు సభ్యులు బచ్చనబోయిన శ్రీనివాస్, బక్కతట్ల మల్లికార్జున్, కొండమీది లక్ష్మీ శంకర్, గుంటోజు చందన రామాచారి, బొడ్డుపల్లి నిరంజన్, షేక్ జహంగీర్, ఆదిరాల శ్రీదేవి శ్రీనివాస్, మారం వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి అనిత యాదగిరి, జింక పెద్దిరాజు, పంగ యాదయ్య, నరసింహ, షేక్ ఫయాజ్, నాగరాజు, కొండల్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు

# శ్రీమంతం కార్యక్రమం

**నేరేడుచర్ల (జనంసాక్షి ) :** మున్సిపాల్టీ పరిధిలో రామాపురం అంగన్వాడీ కేంద్రంలో 5 గురు గర్భిణీ స్త్రీలకు శ్రీ మంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి గర్భిణీ స్త్రీలను ఉద్దేశించి మాట్లాడుతూ గర్భిణీ అని తెలియగానే ఎర్లీ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని,పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తగినంత నిద్ర, వ్యాయామం సరైన టైంలో టీకాలు తీసుకోవడం, మానసిక ప్రశాంతతతో ఉండాలని అప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని.అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మికి ప్రతిరోజు హాజరు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు చింతమల్ల ప్రీతి, పట్టేటి అన్నమ్మ, ఆశా కార్యకర్త విజయ రాణి ,తదితరులు పాల్గొన్నారు.

## నేడుకల్లూరు మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఎన్నికల ప్రచారం

**కల్లూరు డిసెంబర్ 12(జనంసాక్షి)..** ఈనెల 17వ తేదీన కల్లూరు మండలంలో మూడో విడత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచులుగా పోటీ చేసిన అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ 13వ తేదీ మండలంలోని పలు పంచాయతీలలో ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని ముచ్చవరంలో గ్రామంలో ఉదయం 9 గంటలకు ఎన్నికల ప్రచారం ప్రారంభించి తదుపరి ఓబుల్రావుబంజర్ 10:00-యజ్ఞనారాయణపురం 11:00 - లింగాల -12:00 యర్రబోయినపల్లి - ఒంటిగంటకు అనంతరం చెన్నూరు-2...30 గంటలకు ప్రచారం ప్రారంభమై పెద్దకోరికొండి-వెన్నవల్లి-తాళ్లూరి వెంకటాపురం పోచవరంచిన్నకోరుకొండి-చండ్రుపట్ల-రఘున్నధగూడెం తదితర గ్రామాల్లో రాత్రి పది గంటల వరకు ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు. కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.

# స్వతంత్ర అభ్యర్థి విన్నూత ప్రచారం



**మేళ్లచెరువు, డిసెంబర్ 12 (జనంసాక్షి):** మండలంలోని రేవూరు గ్రామంలో సర్పంచి స్వతంత్ర అభ్యర్థిగా జూనెబోయిన అచ్యుతరావు తమ ప్రచారాన్ని విన్నూతంగా సాగిస్తున్నారు. గ్రామ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి హామీలతో గ్రామస్తుల ముందుకు వచ్చారు. అందరిలాగా ఉత్తుత్తి మాటలు కాకుండా ఏకంగా అఫిడవిట్ తో ప్రజల ముందుకు వచ్చారు. తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని చెబుతున్నారు. ముఖ్యమైన 20 హామీలతో మ్యానిఫెస్టో ప్రకటించారు. రైతులు, రైతుకూలీలకు పథకాలు ప్రకటించారు. మ్యనిఫెస్టోలో ప్రధానంగా యువ ఓటర్లను ఆకర్షించే పథకాలు ఉన్నాయి. గ్రామంలో ప్రతిపేద కుటుంబానికి ఏకంగా 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పాలసీ, 'మహాలక్ష్మి కానుక ' పేరుతో ప్రతిపేద కుటుంబానికి ఆడపిల్ల పెళ్ళి కి రూ. 5వేలు, ఆడపిల్ల పుడితే 5 వేలు క్యాష్ ఇస్తానని హామీ పత్రంలో పేర్కొన్నారు. ఇక స్థానికంగా ఉన్న సిమెంటు పరిశ్రమల్లో నుంచి రేవూరు గ్రామానికి ఏటా లక్షల్లో ఆదాయం ఉంటుంది. యువకులకు 3ఎకరాల్లో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేపిస్తానన్నారు. ఇలా ఏకంగా 20హామీలను ప్రకటించి, వాటిని నెరవేర్చకుంటే తానే పదవి నుంచి తప్పుకుంటానని స్టాంప్ పేపర్ మీద రాసి, ప్రజలను ఓట్లు అడుగుతున్నారు. తాను, మద్యం, డబ్బు పంచనని అందుకే అఫిడవిట్ పై మ్యానిఫెస్టోను ప్రకటించానని అచ్యుతరావు చెబుతున్నారు. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఇంటింటికి తిరుగుతూ తమను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు.

## గ్రామంలో శివాలయ గుడి నిర్మాణం పూర్తి చేస్తా

సర్పంచ్ అభ్యర్థి కొల్లాపురి రాములమ్మ



**మునగాల, డిసెంబర్ 12(జనంసాక్షి):** మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాములమ్మ శుక్రవారం ప్రచారంలో పాల్గొన్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాములమ్మ మాట్లాడుతూ గ్రామంలో శివాలయం నిర్మాణం పూర్తి చేస్తానన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తాం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పనలు కృషి చేస్తాం, ఉద్యోగులపై కొందరు రాజకీయ నాయకులు చేసే అసత్యప్రచారం మానుకోవాలి. నన్ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి సర్పంచ్ అభ్యర్థిగా నియమించారు. గ్రామంలో కొందరు నాయకులు అసత్య ప్రచారం చేస్తూ మేము కాంగ్రెస్ పార్టీ అని ప్రచారం చేసుకుంటున్నారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో గెలిచి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

# ఈ విజయం బొల్లోజు అయోధ్యకి అంకితం..

❍ ఘనంగా నివాళులర్పించిన సర్పంచులు వార్డు మెంబర్లు..



**మణుగూరు, డిసెంబర్ 12(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన సర్పంచ్ ,వార్డ్ మెంబర్లు సిపిఐ పార్టీ నాయకులు బొల్లోజు అయోధ్య కి తమ విజయాన్ని అంకితం చేశారు. శుక్రవారం మణుగూరు లోని సిపిఐ కార్యాలయంలో బొల్లోజు అయోధ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 50 సంవత్సరాలు నిర్విరామంగా సిపిఐ పార్టీని నడిపిన వ్యక్తి ఆయన ఆదర్శాలకు ఆలోచనలకు అనుగుణంగా పార్టీ ఎప్పుడూ ఉంటుందని ఆయన చూపిన బాటలో మేమంతా ఉంటామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దివంగత నేత బొల్లోజు అయోధ్య కి సాంబయ్య గూడెం సర్పంచ్ సీడం ఉషారాణి ఉపసర్పంచ్ పులిగిల్ల రమేష్, సమితి సింగారం గెలిచిన వార్డు మెంబర్లు , వజ్జా వెంకటేశ్వర్లు ,వేర్పుల నరేష్ సిపిఐ జిల్లా,మండల నాయకులు ఘనంగా నివాళులర్పించారు .ఈ విజయం అయోధ్య కి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ ,జిల్లా సమితి సభ్యులు సోందె కుటుంబరావు, సిపిఐ సీనియర్ నాయకులు మంగి వీరయ్య,ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం, కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, విఠల్, ఆంజనేయులు,గారబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు దల్ సింగ్ నాయక్ పార్టీకి రాజీనామా..

- నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు ○ గోనెల, రామ్ రెడ్డి ల శిష్యుడు
- టేకులపల్లి మండల కాంగ్రెస్ లో బగ్గు మంటున్న పరిస్థితులు
- దల్ సింగ్ నాయక్ రాజీనామాతో నియోజకవర్గం లోని కాంగ్రెస్ కార్యకర్తలు షాక్



**టేకులపల్లి,డిసెంబర్ 12(జనంసాక్షి):** ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టు కొని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేషనల్ కాంగ్రెస్ నాయకులు, రాష్ట్రస్థాయి కాంగ్రెస్ నాయకులు, మాజీ ముఖ్యమంత్రులు, పలు కేంద్ర, రాష్ట్ర మాజీ తాజా మంత్రులతో మంచి అవినాభా సంబంధాలు కలిగిన,యుక్త చిన్న వయసులో రాజకీయ ఓనమా లు నేర్పిన క్రీ. శే గోనెల వెంకటనారాయణ శిష్యుడిగా 1987లో రాజకీయ రంగ ప్రవేశం చేసి, ఆ తరువాత మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఎదిగి, ఇల్లందు నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ దక్కించుకొని పోటీ చేసి ఓటమిపాలైన టేకులపల్లి మండలానికి చెందిన మారు మూల గ్రామమైన చుక్కాల బోడు తండాకి చెందిన భూక్య దళ్ సింగ్ నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆయన సతీమణి చుక్కాలబోడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ భూక్యగంగాబాయి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం టేకులపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీని వదులుకో లేక కన్నీటి పర్యంతంతో వారికి జరిగిన పరిస్థితులను వివరిస్తూ నిర్ణయం వెలువరిస్తూ భావోద్వేగానికి గురివుతూ వివరాలు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో1987 సంవత్సరంలో ప్రారంభమైన తన రాజకీయ జీవితం 2025లో స్వార్థపరమైన రాజకీయాలకు ఆ పార్టీని వీడడం, మూడు రంగుల జెండాను వదులుకోవడం తన గుండెలను పిండేస్తుందన్నారు. గుండెలు పగిలే విషయమన్నారు. టేకులపల్లి మండలానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ గోనెల వెంకట నారాయణ,మాజీ మంత్రి రామ్‌రెడ్డి వెంకట్ రెడ్డి శిష్యుడిగా, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అభిమానిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీలో ఎందరో పార్టీలు మారుతూ వచ్చినా మండలంలో తానొక్కడినే పార్టీ మారకుండా ఉండి కాంగ్రెస్ ఉనికి కోల్పోకుండా తన వంతు పార్టీకి సేవ చేశానన్నారు. అటువంటి తనను పార్టీలో ఎన్నో అవమానాలకు గురిచేసినట్లు పేర్కొంటూ దళ్ సింగ్ నాయక్ దంప తులు కన్నీటి పర్యంతమయ్యారు. తన రాజకీయ భవిష్యత్ కార్యచరణను త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. స్థానిక సంస్థలు ఎన్నికల సమయంలో టేకులపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే తన మార్కు చూపించుకోవడం కోసం దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీని వీడకుండా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ జెండాలు మోస్తున్న వారికి గుర్తింపు లభించకపోవడంతో, మండలంలో ఇప్పటికే రెబల్ అభ్యర్థుల ప్రభావం ఎక్కువ అవ్వడం, ప్రచార హెూరులో,గెలుపు బాటలో ఉండటం గమనార్హం. ఇలాంటి పరిణామాలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### సీపీఎం అభ్యర్థి కుంచం ఇందిరను

# గ్రామ సర్పంచిగా గెలిపించండి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



**మునగాల, డిసెంబర్ 12(జనంసాక్షి):** నరసింహులగూడెం గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే నరసింహులగూడెం గ్రామ సీపీఎం సర్పంచ్ అభ్యర్థి కుంచం ఇందిర నరసయ్య ఉంగరం గుర్తుకు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. నరసింహులగూడెం గ్రామ సిపిఎం సర్పంచ్ అభ్యర్థిని, వార్డు సభ్యులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నరసింహులగూడెం గ్రామ అభివృద్ధి సీపీఎం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కలిగి ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించడంలో సిపిఎం పార్టీ అగ్రభాగంలో ఉందన్నారు. సిపిఎం సర్పంచిగా గెలిస్తే అవినీతి కి తావు లేకుండా స్వచ్ఛమైన పరిపాలన అందిస్తుందన్నారు. సిపిఎం పార్టీని ఓడించేందుకు గ్రామంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ అనైతిక పొత్తు కుదుర్చుకోవడం సిగ్గుచేటని అన్నారు.నీతిగా,నిజాయితీగా ప్రజల కోసం పోరాటం చేసే వాళ్ళను గెలిపించాలని అన్నారు.గ్రామంలో ప్రజలకోసం పోరాటాలు నిర్వహించి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన చరిత్ర ఎర్రజెండకే ఉందన్నారు. అమరవీరుల స్పూర్తితో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని అన్నారు. సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, సర్పంచి అభ్యర్థి కుంచం ఇందిర నరసయ్య, సీపీఎం అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ న్యాయవాది ఉయ్యాల నర్సయ్య సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి జూలకంటి కొండారెడ్డి,సీపీఎం మండల కమిటీ సభ్యులు సోమపంగు నర్సయ్య శాఖా కార్యదర్శులు మారం వెంకటరెడ్డి, మొగిలిచెర్ల సీతారాములు, నందిపాటి శేఖర్,బొంత స్వరూప,వార్డు అభ్యర్థులు ఉబ్బపెల్లి నాగమణి, కొప్పుల నారాయణ, సోమపంగు గురవయ్య,జూలకంటి రాములమ్మ, మొగిలిచెర్ల నాగమ్మ, జూలకంటి విమలమ్మ, షేక్ ఫర్వీన్ బేగం, ఉయ్యాల పావని, సోమపంగు రేణుక, మొగిలిచెర్ల శివరాజు, నాయకులు పిడమర్తి అబ్రహం, ఏలుగురి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయండి

## జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు..



ఖమ్మం, (జనం సాక్షి): టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీఎన్జీవోస్ యూనియన్ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయాలని, 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన డైరీని మీ అందరి సహకారంతో రూపొందించి, అతి త్వరలోనే మీ ముందుకు తీసుకువస్తామని తెలిపారు. రాష్ట్ర సంఘం, జిల్లా సంఘం పిలుపు ఇచ్చే ఏ కార్యక్రమానికైనా యూనియన్ బాధ్యులు, ప్రాథమిక సభ్యులు విరివిగా పాల్గొంటూ యూనియన్ కార్యకలాపాలను విజయవంతం చేయాలని కోరారు.జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాల్లో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని, అందరూ బాధ్యతగా యూనియన్ మెంబర్షిప్ తీసుకోవాలని చెప్పారు.ఈ సందర్భంగా హాజరైన కార్యవర్గ సభ్యులు ఈ క్రింది ఎజెండా అంశాలపై మాట్లాడుతూ ఈ కింది నిర్ణయాలను తీసుకోవడం జరిగింది.ఏ2026 సంవత్సరం మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.ఏ2026 సంవత్సరం డైరీ %�" క్యాలెండర్ ముద్రణపై తగు సలహాలు, సూచనలు చేశారుఏజిల్లా కమిటీ నుండి రిటైర్డ్ మరియు ట్రాన్స్ఫర్ అయిన కార్యవర్గ సభ్యుల స్థానాలను నూతన సభ్యులతో భర్తీ చేసే అంశంపై నిర్ణయాలు తీసుకున్నారు. టీఎన్జీవోస్ కేంద్ర సంఘం పిలుపు మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాలు అమలు చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డి.ఏ లు, పెండింగ్ బకాయిలు, ఇ.హెచ్.ఎస్ కార్డులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.ఈ యొక్క సమావేశంలో టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘ నాయకులు జెడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, ఎస్.లలిత కుమారి, సహాయ కార్యదర్శులు ఎస్.రాధిక రెడ్డి, తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, హరికృష్ణ కోణార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల శ్రీనివాసరావు, ఈ.రవిచంద్ర , ఖమ్మం నగర అధ్యక్ష,కార్యదర్శులు బెజ్జంకి ప్రభాకరాచారి, పోలవరపు ఆంజనేయులు వైరా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు విజయ్, పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న, శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు, రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు, లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్, రవి కుమార్ , హాస్టల్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, అబ్దుల్ ముఖిత్, ఎన్.రవి, రాజు, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ఆశాస్త్రీయమైన ఎస్ఎస్సి -2026

# పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ ని సవరించాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య

**భువనగిరి, డిసెంబర్ 12 (జనంసాక్షి)** ఇటీవల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన ఎస్ఎస్ సి –2026 పబ్లిక్ పరీక్షల షెడ్యూలు ఆశాస్త్రీయంగా ఉందని, దాన్ని వెంటనే సవరించాలని పిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య,ప్రదాన కార్యదర్శి మెతుకు సైదులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యాశాఖ అధికారుల సొంత నిర్ణయాలతో 7 సబ్జెక్టు పరీక్షలకు గాను 35 సబ్జెక్టురోజుల సమయం ఇవ్వడం సమంజసం కాదని దీనివల్ల విద్యార్థులలో పరీక్షల పట్ల ఆసక్తి పోతుందని, తుది ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని,మరోవైపు మిగిలిన 6–9 తరగతుల వార్షిక పరీక్షల నిర్వాహణకు, ఫలితాల ప్రకటనకు తీవ్ర ఆటంకం కలుగుతుందని, పరీక్ష నిర్వహణ కూడా చాలా ఇబ్బందికరంగా మారుతుందని, ఎస్ఎస్ సి పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాలను భద్ర పరచడం, విడుదల చేయడం కూడా వ్యయ ప్రయసాలతో కూడుకున్న ప్రక్రియని, ఇటువంటి అసం బద్దమైన షెడ్యూల్ వలన ఉపాధ్యాయుల, విద్యా ర్థుల, పాఠశాలకు విధులకు తీవ్ర ఆటంకం జరుగుతుందని, అశాస్త్రీయ మైన ఎస్ఎస్ సి–2026 పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ ని వెంటనే సవరించాలని టిఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

# ఎన్నికల కోడ్ అమలులో ఉంది..

## గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు నిర్వహించవద్దు

### ఈ బయ్యారం ఎస్సై సురేష్

పినపాక, డిసెంబర్ 12(జనం సాక్షి): గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఈ బయ్యారం ఎస్సై సురేష్ తెలిపారు. ఆయన పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ల గల పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు, సంబరాలు పూర్తిస్థాయిలో ఎన్నికల కోడ్ అయ్యేవరకు నిర్వహించవద్దని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చట్టరిత్య కేసులు తప్పవని హెచ్చరించారు. అలాగే మొదటి దశ ఎన్నికలు పినపాకలో ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## సపరియలు చేసి... ఆపై కుటుంబానికి అప్పగించి

## మానసిక దివ్యాంగుడిని చేరదీసిన అన్నం ఫౌండేషన్



ఖమ్మం, (జనంసాక్షి): మానసిక దివ్యాంగుడిని చేరదీసి సపరియలు చేసి ఆపై కుటుంబానికి అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 10వ తారీఖు నాడు అన్నం ఫౌండేషన్ సేవలో భాగంగా మధ్యప్రదేశ్ రాష్ట్రం వెళ్లి తిరిగి వస్తుండగా తెలంగాణ రాష్ట్రం భూపాల్ పల్లి జిల్లా భూపాల్ పల్లి కాళేశ్వరం అటవీ ప్రాంతంలో 35 సంవత్సరాల గుర్తుతెలియని మగ వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి మాసిన బట్టలతో పెరిగిన జుట్టుతో నడవలేని స్థితిలో ఉన్నాడు. అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు వ్యక్తి దుస్థితిని చూసి చలించి అతన్ని చేరదీసి భూపాల్ పల్లి పోలీసుల ముందు హాజరు పరిచారు. భూపాల్ పల్లి పోలీసులు ఇతను మతిస్థిమితం కోల్పోయి ఏమీ చెప్పకుండా అదవి ప్రాంతంలో తిరుగుతున్నాడని పోలీస్ సమాచారం మేరకు భూపాల్ పల్లి నుండి ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి తరలించి సఫారియలు చేసి ఆకలి తీర్చి అతన్ని విచారించగా నాది సికింద్రాబాద్ లాల్ బజార్ శాస్త్రి నగర్ కు చెందిన వ్యక్తిని నా పేరు శేఖర్, తండ్రి పేరు కుమార్, తల్లి పేరు కళ, భార్య పేరు ఇందు, తనకు ఇద్దరు పిల్లలు అని చెప్పినాడు. నాన్న తోపుడు బండిమీద అల్లం ఎల్లిపాయలు శాస్త్రి నగర్ లో అమ్ముతాడని చెప్పినాడు. సమాచారాన్ని ఇంటర్నెట్ ద్వారా సికింద్రాబాద్లోని తిరుమలగిరి పోలీసులకు, సమాచారం ఇవ్వగా పోలీసు వారు కుటుంబ సభ్యులకి ఫోటోతో పాటు వివరాలు తెలియపరచగా కుటుంబ సభ్యులు వీడియో కాల్ ద్వారా చూసి గుర్తుపట్టారు. హైదరాబాదు నుండి ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి చేరుకున్నారు. తల్లి కళ, మేనమామ రాజేష్, మేనత్త రజినికి టూ టౌన్ పోలీసుల సమక్షంలో అప్పగించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు అన్నం శ్రీనివాసరావును అభినందించారు.

## స్థానిక ఎన్నికల ఫలితాలు అధికారపార్టీ అసమర్థ పాలనకు నిదర్శనం : అన్నెపర్తి యాదగిరి



చండూరు డిసెంబర్ 12 (జనంసాక్షి) స్థానిక సర్పంచ్ ఎన్నికల ఫలితాలలో చండూరు మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరగగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం 6 స్థానాల్లో బిజెపి, బి.ఆర్.ఎస్, ఇతర అభ్యర్థులు 12 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లుగా గెలవడం అధికార పార్టీ అసమర్థ పాలనకు నిదర్శనమని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి విమర్శించారు. ఆరు గ్యారంటీలు, అద్దగోలు హామీలను నమ్మి గెలిపిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ప్రజలు ఆక్రోశంతో, ఆలోచనతో ప్రతిపక్ష పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అధికారపార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పారని, చైతన్యంతో అధికార పార్టీ నాయకుల అహంకారాన్ని గుర్తించి ఓట్లేసిన ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఓట్లతో గెలిచి ఆ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా మాయమాటలతో నమ్మక ద్రోహం చేస్తే, గద్దెనెక్కించిన ప్రజలే తిరిగి వారిని గద్దె దించి బుద్ధి చెబుతారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా నిరూపించారని ఆయన అన్నారు. ఇకనైనా షోయింగ్ రాజకీయాలు మాని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. గెలిచిన వార్డు మెంబర్లు, సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ... గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తక్షణమే గ్రామ సమస్యల పరిష్కారం కోసం పనిచేసి ప్రజల ఋణం తీర్చుకోవాలని ఆకాంక్షించారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం:మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ



కొండమల్లేపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి): గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అన్నారు.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండమల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డితో కలిసి వివిధ వార్డులలో ఉన్న ప్రజలు, వ్యాపార సంఘాల ముఖ్య నేతలతో కలిసి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలాంటి సర్పంచుల వ్యవస్థను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గ్రామ అభివృద్ధి కోసం సేవలు చేసిన సర్పంచులు గత ప్రభుత్వంలో బిల్లులురాక ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సాగును నీటి కాలువల అభివృద్ధి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఉచిత కరెంటు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ప్రాజెక్టుల పునర్నిర్మాణాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కొండమల్లేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డిని గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు. కాంగ్రెస్ పాలన ఇంకా మూడేళ్లు ఉన్నందున ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఎలాంటి కల్మషం, స్వార్థం లేని యువకుడు పసునూరి యుగేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల ముఖ్య నేతలు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వివిధ వార్డుల అభ్యర్థులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో 9 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం

### ○14 గ్రామపంచాయతీలలో 9 స్థానాల్లో కాంగ్రెస్ సర్పంచులు గెలిచారు ○ బి ఆర్ ఎస్,2 సిపిఐ 2 సీపీఎం 1 స్థానాల్లో సర్పంచులు గెలిపొందారు

మణుగూరు, డిసెంబర్ 12 (జనంసాక్షి): స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడు %-% 14 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ 9 సర్పంచ్ స్థానాలు స్వాధీనం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి తన దూకుడును ప్రదర్శించింది. మొత్తం 14 గ్రామపంచాయతీలకు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 9 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించగా టీఆర్ఎస్ అభ్యర్థులు 2 సిపిఐ 2 సిపిఎం 1 సర్పంచ్ లు గెలుపొందారు.ఈ ఫలితాలు వెలువడడంతో రెండు పార్టీల కార్యకర్తల్లో భిన్న భావోద్వేగాలు వ్యక్తమయ్యాయి. కాంగ్రెస్ శ్రేణులు ఆనందంలో మునిగితేలుతుండగా, టీఆర్ఎస్ అధిష్ఠానం మాత్రం ఓటర్ల అభిమతాన్ని విశ్లేషించే దిశగా అడుగులు వేస్తోంది.కాంగ్రెస్ ఆధిక్యం గ్రామాల్లో స్పష్టంగా కనిపించింది.వివిధ గ్రామాల్లో జరిగిన ప్రచారంలో అభివృద్ధి, పంచాయతీ నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. గ్రామస్థాయిలో ప్రజలతో నేరుగా కాంటాక్ట్ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువగా మెజారిటీ ఓట్లతో విజయం సాధించారు.టీఆర్ఎస్ కూడా పోటీతత్వం చూపింది ఇక 2 గ్రామాల్లో టీఆర్ఎస్ అభ్యర్థుల విజయం వార్డు మెంబర్లు గా గట్టి పోటీ ఇచ్చారు. తమ పరిధిలో అభివృద్ధి పనుల ఆధారంగా ఓటర్లు నమ్మకాన్ని కొనసాగిస్తున్నారని టీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక రాజకీయాలకు నూతన దిశగా ఈ ఫలితాలు రానున్న స్థానిక సంస్థల, మండల-జిల్లా పరిషత్ ఎన్నికలకు దిశానిర్దేశం చేసేలా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పెరుగుతున్న బలం, టీఆర్ఎస్ నిలకడ రెండూ ప్రాంతీయ రాజకీయాల్లో ఆసక్తికర మార్పులకు దారితీస్తాయని అభిప్రాయ పడుతున్నారు.

**సంక్షేమ పథకాల ప్రభావం:**

కాంగ్రెస్ ప్రభుత్వం సాధారణంగా సంక్షేమ పథకాలపై దృష్టి పెడతాయి. గ్రామాల్లో ఓటర్లకుపింఛన్లు,విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు,రైతులకు ఇచ్చే సాయం వంటి బెనిఫిట్లు స్పష్టంగా చేరితే, ఓటర్లు వెంటనే స్పందిస్తారు. ఈ విజయాలు కూడా అలాంటివే గ్రామపంచాయతీ ఎన్నికల్లో వ్యక్తిగత కాంటాక్ట్ చాలా ముఖ్యమైంది. నాయకులు కార్యకర్తలు మధ్య సఖ్యత లేకపోవడం వల్ల ప్రజల్లో విశ్వాసాన్ని కొంత కోల్పోయారు. ఇకనైనా మార్పు రావాలి కాంగ్రెస్ స్థానిక నాయకులు ప్రజలకు చేరువ కావడం, గ్రామ సమావేశాలు, తక్షణ స్పందన, సమస్యలకు అదనపు శ్రద్ధ చూపటం వల్ల ఆ పార్టీకి మరింత బలం చేకూరుస్తుంది.

**టీఆర్ఎస్‌తో పోటీ ఉన్నా, కాంగ్రెస్ 'అధిక్యం' సాధించింది:**

14 గ్రామపంచాయతీలలో 9 స్థానాలు గెలవడం అంటే స్పష్టమైన ఆధిక్యం, కానీ 5 గ్రామాల్లో ఇతర పార్టీలు గెలవడం కూడా ప్రతిపక్షం ఇంకా బలంగా ఉందని చెప్పుతుంది. ప్రజలు పూర్తిగా ఒక్క పార్టీకే మొగ్గు చూపడం కాదు రెండింటి మధ్య ఎన్నికల పోటీ సమంగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కొద్దిగా ముందంజలో ఉందని సంకేతం మాత్రమే పాలనపై రాబోయే ఎన్నికలలో ప్రజల్లో స్థిరమైన నమ్మకం పెరుగుతోందా?ఆ సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి. గ్రామస్థాయిలో కాంగ్రెస్‌కు వచ్చిన మద్దతు రాష్ట్ర పాలనపై కూడా సానుకూల అభిప్రాయం పెరుగుతుందని సూచిస్తుంది. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో నమ్మకాన్ని పెంచితే భవిష్యత్తులో పార్టీ మనుగడ కొనసాగుతుంది.




ఈ స్థానిక ఫలితాలు ఆధారంగా చూస్తే,"కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అనుకూల వాతావరణం ఉంది. ప్రజలు ప్రభుత్వ పనితీరును కొనసాగించాలని భావిస్తున్నట్లు సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. "అలాగే టీఆర్ఎస్ కూడా బలహీనంగా మారలేదు, కానీ ప్రస్తుతం కాంగ్రెస్‌కు గ్రామస్థాయిలో పెరుగుతున్న అంగీకారం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ నాయకులు మధ్య బలహీనత తగ్గిన టీఆర్ఎస్ నాయకుల్లో బలం పెరిగితే ఫలితాలు తారు మారయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.

# కిషోర్ నాయక్ ఘనవిజయం..

○ సారపాకలో పదేళ్ల తర్వాత ఎన్నికలు ○ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్ డిసెంబర్ 12 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ సారపాక లో ఉత్కంఠ వరితంగా సాగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో శివరాం కిషోర్ నాయక్ ఘన విజయం సాధించారు. కాంగ్రెస్, తెలుగుదేశం సిపిఐ సిపిఎం కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన కిషోర్ నాయక్ కి కార్మిక సంఘాలు మద్దతును ప్రకటించిన నేపథ్యంలో 10 సంవత్సరాలు తర్వాత సారపాక పంచాయతీలో జరిగిన ఈ ఎన్నికలలో ప్రత్యర్థి మాజీ సర్పంచ్ చందు నాయక్ పై 3000 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో గెలిచిన శివరాం కిషోర్ నాయక్ కు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో కిషోర్ నాయక్ మాట్లాడుతూ... ఈ గెలుపులో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్క ఓటరుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కిషోర్ నాయక్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలలో సందడి వాతావరణంలో కొత్తదనం సంతరించుకుంది.

పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను

# అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..



**చిలుకూరు,డిసెంబర్ 12(జనంసాక్షి):**

మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మరియు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు పాల్గొన్నారు. ఈ సంధ ర్భంగా వారు మాట్లాడుతూ సూర్యా ఎట జిల్లాకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉన్నదని దొడ్డ నరసయ్య, బొమ్మగాని ధర్మభిక్షం, భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, దేవులపల్లి వెంకటేశ్వర రావు, ఉప్పల మాల్సూర్,దొడ్డ నారాయణ రావు, చింతలపూడి రాములు, లాంటి మహోన్నత చరిత్ర గల నాయకులు జిల్లాలో జన్మించారని అన్నారు. ఆంధ్ర మహాసభకు ఆతిధ్య మిచ్చిన ఈ నేలపై ఎర్రజెండా ఎగరా లంటే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గా లతో పాటు అగ్రవర్ణాలలోని అభ్యుద యవాదులు, నిరుపేదలు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజాతంత్ర వాదులు, విద్యార్థులు, యువజనలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు కలిసి సిపిఐ పార్టీ అభ్యర్థి దొడ్డా మణిరమేష్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. చిలుకూరుతో, జెర్రిపోతుల గూడెం, నారాయణపురం గ్రామాలలో సిపిఐ పార్టీ అభ్యర్థులను, సిపిఐ మిత్ర పక్షాలను అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచి అభ్యర్థి దొడ్డ మణి రమేష్ , సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు సాయబెల్లి, సిలివేరు ఆంజనేయులు, గీత పరివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, కస్తూరి సైదులు, ఎస్కే హుస్సేన్, శ్రీకాకుళం బ్రహ్మం, కాటూరి అంకులు, బాలబోయిన రాంబాబు, సోపాల కవిత, దొడ్డ నాగేశ్వరరావు, సిరాపురపు శ్రీనివాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీకి వ్యతిరేకం కమ్యూనిజం

కమ్యూనిజంతోనే దోపిడీకి అంతం

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు




**హుజూర్ నగర్, డిసెంబర్ 12 (జనంసాక్షి):**

సంపన్న వర్గాల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిజం ఆవిర్భవించిందని దానితోనే దోపిడీ అంతమవుతుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ సభ్యత్వ నమోదు, ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారీ వర్గ శ్రమ దోపిడీని కమ్యూనిజం ఎప్పుడు వ్యతిరేకిస్తుందన్నారు. బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానం కూడా సామాన్య ప్రజలను దోచుకోవడమే అన్నారు. దేశంలో కమ్యూనిజం ఆవిర్భవించి శత వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన సిపిఐ భారీ బహిరంగ సభ జనవరి18న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరంమల్లేశ్వరి, మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ, జడ వెంకన్న, జక్కుల రమేష్, యల్లావుల ఉమా, చక్రాల స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా యక్షగాన కళాకారుడు తప్పట్ల ఎల్లయ్య విజయం



**తుంగతుర్తి డిసెంబర్ 12 ( జనంసాక్షి)**

కళాకారుడిగా యక్షగాన పాటలు పాడుతూ వేదికపై పాత్రలతో ప్రేక్షకులను అలరించిన కళాకారుడు, ఇప్పుడు ప్రజల ఆశీర్వాదంతో మండల పరిధిలోని వెంపటి గ్రామ టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ గా ఎన్నికయ్యారు, కళా సేవతో పాటు ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఆయనను ఎన్నికల రంగంలోనూ విజయవంతుడిని చేసింది. గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధిలోని వెంపటి గ్రామ సర్పంచ్ గా తప్పట్ల ఎల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూరంగ స్థలంలో నైపుణ్యం, ప్రజలతో ఉన్న అనుబంధం, గత పదేళ్లలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ చేసిన అభివృద్ధి ఈ విజయానికి ప్రధాన కారణమని అన్నారు. గ్రామాభివృద్ధి, కళాసంస్కృతి ప్రోత్సాహం, యువతకు అవకాశాలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని కొత్త సర్పంచ్ వెల్లడించారు. అన్ని పార్టీల నాయకుల సలహా సూచనలతో గ్రామస్తులు సహకారంతో ఈ గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నాకు ఇంత మెజార్టీ ఇచ్చి గెలిపించిన వెంపటి ప్రజానీకానికి పేరుపేరునా పాదాభివందనాలు తెలిపారు.



# సింగరేణి మండలానికి చేరిన బ్యాలెట్ బాక్సులు

**కారేపల్లి, డిసెంబర్12(జనంసాక్షి) :**

గ్రామపంచాయతీ మూడో విడుత ఎన్నికలు ఈనెల 17 నిర్వహించటానికి అధికారులు సన్నహాలు చేస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం సింగరేణి మండలానికి బ్యాలట్ బాక్సులు వచ్చాయి. వాటిని ఎన్నికల సామాగ్రి పంపిణి, స్వాధీన కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిల్వచేశారు. ప్రత్యేక వాహనంలో జిల్లా అధికారుల పర్యవేక్షణలో వచ్చిన 370 బ్యాలట్ బాక్సులు మండల కేంద్రానికి చేరుకున్నాయి. బ్యాలెట్ బాక్సులను ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ దగ్గరుండి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఈనెల 17వ తేదీన జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కారేపల్లి, డిసెంబర్12(జనంసాక్షి) :**

సింగరేణి మండలంలోని కారేపల్లి క్రాస్ రోడ్, చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ లు జీ.ప్రితి, డీ.రాజేశ్వరిలు తెలిపారు. సబ్ స్టేషన్ల మరమ్మతుల దృష్ట్యా కారేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ను నిలిపుదల జరుగుతుందన్నారు. చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# జనంసాక్షి విలేకరికి మాతృవియోగం



**కారేపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి) :**

కారేపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుడెల్లి శ్రీనివాసరావుకు శుక్రవారం మాతృ వియోగం కల్గింది. గుడెల్లి సోమమ్మ(85) వృద్దాప్య అనారోగ్యంతో బాధపడుతుంది. పరిస్థితి విషమించి అమె మృతి చెందారు. మృతురాలికి కుమారుడు గుడెల్లి శ్రీనివాసరావు జనం సాక్షి విలేకరిగా పని చేస్తుండగా ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సోమమ్మ మృతదేహాన్ని కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి పాలిక శ్రీను, కార్యదర్శి బాదారావత్ రాము, ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బానోత్ బాలు, సీనియర్ జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళ్లు అర్పించారు.



సూర్యాపేటలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన ఆరెగూడెం గ్రామ సర్పంచ్ ఏశమల్ల నిరంజన్, నాయకులు, కార్యకర్తలు

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

❑మౌలిక వసతుల బలోపేతమే నా ధ్యేయం

❑ సర్పంచ్ అభ్యర్థి సిలివేరు లక్ష్మయ్య



పోచంపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి): ప్రజలు తనను సర్పంచ్‌గా ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని బిఆర్ఎస్ బలపరిచిన మెహర్ నగర్ సర్పంచ్ అభ్యర్థి సిలివేరు లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ మెహర్ నగర్ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. జలాల్పూర్ మెహర్ నగర్ మధ్యలో గల వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. మెహర్ నగర్ కు బస్సు పునరుద్ధరిస్తామని అన్నారు. తనను కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని గ్రామ ప్రజలను లక్ష్మయ్య కోరారు.

## కార్యకర్తలే పార్టీకి బలం, ఆధారం, పార్టీకి భవిష్యత్తు

### టిజిఎఫ్‌డిసి చైర్మన్ పొదెం వీరయ్య



భద్రాచలం డిసెంబర్ 12 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలకు నాయకులు ఎల్లప్పుడూ అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వాలని, కార్యకర్తలే పార్టీ బలం, పార్టీ ఆధారం, పార్టీ భవిష్యత్తు అని విలేకరుల సమావేశంలో ఆయన స్పష్టం చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల ప్రజలకు టి జి ఎఫ్ డి సి చైర్మన్ పొదెం వీరయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. భద్రాచలం నియోజకవర్గంలో జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను విజయాన్ని అందజేసిన ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా, లేనప్పటికీ పార్టీ పతాకాన్ని ఎత్తిపట్టిన నిజాయితీగల సీనియర్ కార్యకర్తలు, స్థానిక నాయకులకు సముచిత గౌరవం, స్థానాలు ఇవ్వడం పార్టీలో శిస్తు, ఐక్యత కోసం అత్యవసరమని తెలిపారు. కొత్త నాయకత్వం మంచిదే కాని%౦% పార్టీని కష్టకాలంలో జండా మోసిన కార్యకర్తలను విస్మరించడం పార్టీకి చాలా పెద్ద నష్టం అని హెచ్చరించారు. ఇటువంటి పరిస్థితులు కొనసాగితే పార్టీ విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉన్నదని, అది ఎవరికి కూడా మేలు కాదని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు.

**చర్ల మండలంలోని వ్యవహారాలపై కఠిన వ్యాఖ్యలు..**

చర్ల మండలంలో జరిగిన మేజర్ గ్రామపంచాయతీ, ఇతర పంచాయతీల ఎన్నికల్లో కొంతమంది కాంగ్రెస్ నాయకులు అని చెప్పుకుంటూ బహిరంగంగా టిఆర్ఎస్ అభ్యర్థులకు సపోర్ట్ చేయడం తాను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నానని పొదెం వీరయ్య వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన అభ్యర్థులు ఉన్నప్పటికీ, తమ పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల పక్షాన నిలబడి, కాంగ్రెస్ కార్యకర్తలను అవమానించే విధంగా వ్యవహరించడం అంగీకారయోగ్యం కాదని అన్నారు. ఒక మేజర్ పంచాయతీలో మాత్రమే కాకుండా మండలంలోని పలు గ్రామపంచాయతీలలో నిజాయితీగల కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడ నిలబడ్డా అక్కడ వారిని ఇబ్బందులకు గురి చేసిన ప్రతి సంఘటనను పార్టీ గమనంలో ఉంచుకుంటుందని స్పష్టం చేశారు. ఇలాంటి వ్యవహారాలు మళ్లీ పునరావృతమైతే, వ్యవస్థలో వ్యక్తుల కంటే పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలే ఇంపార్టెంట్%౦% వారి మనోభావాలు దెబ్బతినే పరిస్థితి రానీయనని ఆయన కఠినంగా హెచ్చరించారు. కార్యకర్తలు ధైర్యంగా, ఐక్యతతో నిలబడితేనే పార్టీ ఒకే తాటిపై నడుస్తుంది. అవసరమైతే కార్యకర్తల తరపున తానే ముందుంటానని, వారిని ఎవరూ నిర్లక్ష్యం చేయలేరని పొదెం వీరయ్య స్పష్టం చేశారు.

### ప్రజా పాలన కోసం బిసి సామాన్యుడైన

## తనను ఆదరించాలి

### ఎస్ లింగోటం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జి



చౌటుప్పల్ డిసెంబర్ 12(జనంసాక్షి) ప్రజా పాలన కోసం బిసి సామాన్య నాయకుడైన తనను ప్రజలు ఆదరించి గెలిపించాలని బీఆర్ఎస్, టీడీపీ, జనసేన పార్టీలు బలపర్చిన ఎస్.లింగోటం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జీ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మద్దతుదారులతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ విజయం అత్యంత కీలకమని, పారదర్శక పాలన అందిస్తానని తెలిపారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య, వీధి దీపాల నిర్వహణ, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి కృషి చేస్తానని తెలిపారు. వార్డుల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను సైతం వెంటనే పరిష్కరించి, గ్రామ పంచాయతీతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.

## వాణిజ్య వాహనముల నిమిత్తము సహకార కేంద్ర బ్యాంక్ రుణాలు



చండూరు డిసెంబర్ 12 (జనంసాక్షి) చండూరు సహకార కేంద్ర బ్యాంక్ నందు వాణిజ్య వాహనాల రుణముల మంజూరీలో భాగంగా గుండ్ల శంకర్ పసునూరు గ్రామం దరఖాస్తుదారులకు జె.సి.బి రుణము 30 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్యాంకు డైరెక్టర్, ఎఫ్ ఎస్ సి ఎస్ చండూరు చైర్మన్ శ్రీమతి కోడి సుష్మ, మరియు కౌన్సిలర్ కోడి వెంకన్న, బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు. దీనిలో భాగంగా బ్యాంకు డైరెక్టర్ శ్రీమతి కోడి సుష్మ, మాట్లాడుతూ.... బ్యాంకు యందు వాణిజ్య వాహనాల నిమిత్తము వివిధ రకాల వాహనాలు అనగా ట్రక్కులు , లారీలు, జెసిబి లు, కార్లు, బస్సులు, అన్ని రకాలైన వాహనాలకు వ్యవసాయ భూమిని ఒక ఎకరం నుండి మూడు ఎకరాల వరకు బ్యాంకు నందు తనకా ఉంచుకొని అతి తక్కువ వడ్డీ రేటుకు ఆరు నెలలకు ఒకసారి చొప్పున వాయిదా తో రుణము మంజూరు చేయుచున్నారని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



సూర్యాపేటలోని వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన సూర్యాపేట మండలం ఎల్కారం గ్రామ సర్పంచ్ కుంటిగొర్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు

# గ్రామాభివృద్ధే నా ధ్యేయం

◆ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

◆బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సామ రవీందర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి):** ధర్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సామ రవీందర్ రెడ్డి ప్రజల అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని వెల్లడించారు. శుక్రవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనపై నమ్మకం ఉంచితే, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ధర్మారెడ్డి పల్లి గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానని తెలిపారు. మౌలిక వసతుల మెరుగుదల, శుభ్రత, శుద్ధమైన మంచినీటి సదుపాయం, విద్యా, వైద్య రంగాల అభివృద్ధి వంటి అంశాల్లో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నిష్పక్షపాత పరిపాలనతో గ్రామం అభివృద్ధి కోసం శ్రమిస్తానని సామ రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు.



## సీతంపేట సర్పంచ్, ఉప సర్పంచ్‌లను
# అభినందించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక, డిసెంబర్ 12 (జనంసాక్షి):** పినపాక మండలం సీతంపేట పంచాయతీ సర్పంచ్ గా రెండవసారి ఎన్నికైన పోతినేని శివ శంకర్, ఉపసర్పంచ్ గా ఎన్నికైన ఆరే స్రవంతి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామస్తుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ విజయానికి కారణమైన ఆరె నవీన్ కుమార్, బందారు సాంబశివరావు, కొండేరు సంపత్ తోపాటు స్థానిక నాయకులను, బీసీ నాయకులను ఎమ్మెల్యే అభినందించారు.

## ఇబ్రహీంపేటలో బిఆర్ఎస్ ర్యాలీకి ప్రజల నుంచి ఘన స్వాగతం

**హాలియా, డిసెంబర్ 12 జనంసాక్షి:** అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి యడవల్లి మహేందర్ రెడ్డికి మద్దతుగా చేరుకున్న నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్‌కు గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆత్మీయత, మద్దతుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ అభ్యర్థికి ఒకతాటిపైకి వచ్చి సహకరించాలని కోరారు.







# జర్నలిస్టు హృదయం ప్రజాసేవలో నేతాజీ ప్రయాణం

**చింతకాని , డిసెంబర్ 12 (జనంసాక్షి)** పేదల చెమట చుక్కలతో రాసుకున్న చరిత్రకు ఎర్రజెండా ఒక నీడ కాదు%ొ% ఆశ్రయం. ఆ ఆశ్రయం క్రిందే పెరిగిన దూసరి నేతాజీ, చిన్నప్పటి నుంచే పోరాట మే తన శ్వాస, ప్రజాదీక్షే తన ధ్యేయమని మనసులో నాటుకున్నాడు. ఆయన తండ్రి ఎందుకు "నేతాజీ" అనే పేరు పెట్టారో కానీ ఆ పేరు గుండెల్లో దాగిన ధైర్యాన్ని, ప్రజల కోసం నిలబడే తత్వాన్ని ఆయనకు మరింత బలంగా నేర్పింది. తాత స్వామిగౌడ్, తండ్రి రాములుఇద్దరూ పేదల పక్షాన నిలబడి సాగించిన పోరాటాలకు సాక్ష్యంగా బాలనేతాజీ కలిగిన స్ఫూర్తి, ఆయనను జనబాటలో నడిపే శక్తిగా మారింది. చిన్ననాటి నుంచే కమ్యూనిస్టు తత్వాన్ని రక్తంలో కలుపుకున్న నేతాజీ, పేదల బాధలో తన బాధను చూసే నాయకుడిగా రూపుదిద్దుకున్నాడు. విద్యపై ఆసక్తితో %డి.నాఎ% పూర్తి చేసి, జర్నలిజంలో డిప్లొమా పొందిన ఆయన, మీడియా రంగంలో అత్యంత ప్రాచుర్యం కలిగిన ఒ ఛానల్ లో కీలక పాత్ర పోషిస్తూ, నిజం కోసం నిర్భయంగా నిలబడే జర్నలిస్టుగా తన ముద్ర వేశాడు. అయితే కెమెరా ముందు నిలబడటం ఆయనకు సరిపోలేదు కెమెరా వెనకాల ఉన్న ప్రజల కన్నీళ్ళు, పల్లెల్లో మౌనంగా వినిపించే కూలీల అరుపులు, వర్షాలు పడితే మునిగిపోతున్న ఇళ్లు ఈ కష్టాలన్నీ ఆయన హృదయాన్ని మరింతగా కదిలించాయి. "కెమెరా ఎదుట నిలబడటం కాదు ప్రజల ముందుకు నిలబడాలి" అన్న సంకల్పంతో ఆయన నేరడ పంచాయతీ సర్పంచ్‌గా సిపిఐ పార్టీ నుండి పోటీకి దిగగా, ప్రజలు జాలువారిన అభిమానంతో ఆయనకు అఖండ విజయాన్ని అందించారు. ఇది కేవలం ఎన్నికల ఫలితం కాదు ఒక గ్రామం తన భవిష్యత్తును ఒక యువ నాయకుడి చేతిలో పెట్టిన చారిత్రాత్మక తీర్పు. నేతాజీ భావోద్వేగంగా మాట్లాడుతూ "మా కుటుంబానికి ఎర్రజెండా అంటే కేవలం రంగు కాదు... ప్రాణం.

పేదల శ్వాస, కూలీల చెమట, రైతుల కష్టంఇవే మా బలం. ప్రజాసేవ కోసం నేనే కాదు... మా వంశమే జన్మించింది," అని అన్నారు. నేరడ లో సంవత్సరాలుగా పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రతి వీధిని సిమెంట్ రోడ్లతో తీర్చిదిద్దడం, అన్ని వాడల్లో స్థిరమైన విద్యుత్ సౌకర్యాలు, స్థానిక పాఠశాలల అభివృద్ధిఇవన్నీ అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటానని నేతాజీ స్పష్టం చేశారు. "ప్రజలకు సమస్య వచ్చినపుడు ఇంట్లో కూర్చునే నాయకుడు నేను కాదు%ొ%వారి గుమ్మం ఎదుట నిలబడి పరిష్కారం చూపించే నాయకుడిని," అని ధైర్యంగా ప్రకటించారు. ప్రజల సమస్యలను ఒక్కొక్కంటిని వినిపించి, వాటి పరిష్కారానికి తాను అంకితమై పనిచేస్తానన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న నేతాజీపై ఇప్పుడు గ్రామంలోని ప్రతి హృదయం నమ్మకంతో నిలిచింది. కమ్యూనిస్టు తత్వం చెప్పే సమానత్వం, పేదలపట్ల ప్రేమ, ప్రజా పోరాటంఈ మూడు విలువలను హృదయంలో దాచుకున్న నేతాజీ, నీరడ పల్లెల్లో ఒక కొత్త వెలుగుగా మారాడు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి



చేయడం, గుంపులుగా తిరగడం వంటి ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైన చర్యలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. కౌంటింగ్ అనంతరం ఎటువంటి ర్యాలీలకు, విజయోత్సవ సంబరాలకు అనుమతి లేదని గెలిచిన ఓడిన అభ్యర్థులు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్ ఈనెల 17 వరకు ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీటర్లుగా నమోదు చేస్తామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చిన్న కొండూరు ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎలుక రాజు యాదగిరి



**చౌటుప్పల్ డిసెంబర్ 12 (జనంసాక్షి)** ఉంగరం గుర్తుపై గ్రామ ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి నన్ను ఆశీర్వదిస్తే చిన్న కొండూరు గ్రామంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎలుక రాజు యాదగిరి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించిన ఎలుక రాజు యాదగిరి, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే మార్పు కావాలని, ఆ మార్పు ప్రజలు తలుచుకుంటే అవుతుందని చెప్పారు. గ్రామంలో అసంపూర్తిగ ఉన్న సిసి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేస్తానని తెలిపారు. గ్రామంలో అర్హులైన వారికి పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లను ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ సమస్యలను తీర్చేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి వైపు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గ్రామ ఓటర్లు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. గ్రామంలో సమస్యలన్నీ తెలుసునని ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించినట్లయితే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది చూపిస్తానన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా పరిష్కారం చేస్తానన్నారు. నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని నిరుద్యోగ యువతకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. పంచాయతీ పాలన పారదర్శకంగా నిర్వహించి గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెడతానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వారితో పాటు పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో వారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ అంగన్‌వాడీ మృతి




**కారేపల్లి, డిసెంబర్12(జనంసాక్షి) :**
ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ అస్వస్తకు గురైన అంగన్‌వాడీ టీచర్ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం కు చెందిన అంగన్‌వాడీ టీచర్ వనపట్ల విజయకుమారి(51) అస్వస్తతకు గురు కావటంతో ఆసుపత్రి కి తరిలించి చికిత్స ఇప్పిస్తున్నారు. పరిస్థితి విషమించటంతో ఆమె శుక్రవారం మృతి చెందింది. కుటుంబసభ్యులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. బాజుమల్లాయిగూడెం అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్న వనపట్ల విజయకుమారి మొదటి విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న కొనిజర్ల మండలంలో ఈనెల 10 తేదిన ఎన్నికల విధులకు హాజరైంది. విధులు నిర్వహిస్తుండగా అస్వస్తతకు గురికావటంతో అమెను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న విజయకుమారి పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందింది.

**పంచాయతీ ఆఫీస్ ఎదుట అందోళన**
అంగన్‌వాడీ టీచర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బాజుమల్లాయిగూడెం పంచాయతీ ఆఫీస్ ఎదుట శవాన్ని ఉంచి అందోళనకు దిగారు. కుటుంబానికి అన్నిరకాల అదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మృతదేహాన్ని అంగన్‌వాడి వర్కర్‌యూనియన్(ఏఐటీయూసీ) నాయకురాలు సీతామహాలక్ష్మి, ఉంగరాల సుధాకర్, భాగం వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకట్, ధన్‌రాజ్ లు సందర్శించి నివాళ్లు అర్పించారు.

# వార్డు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తా

**7వ వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి :చేన్నగొని రాణి లింగస్వామి గౌడ్**



**చౌటుప్పల్ డిసెంబర్ 13(జనంసాక్షి)**
వార్డు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానని స్వాములవారి లింగోటం గ్రామ 7వ వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెన్నగోని రాణి లింగస్వామి గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్యాస్ పొయ్యి' గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,వెలుగు ఫౌండేషన్ సహకారంతో గ్రామ పంచాయతీ తరఫున నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. పారదర్శక పాలన అందించి, గ్రామంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేస్తానన్నారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు,వీధిలైట్లను ఏర్పాటు చేయిస్తానని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నగోని విజయలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్, రాచకొండ సైదులు గంగిరెడ్డి భూపాల్ రెడ్డి,బత్తుల రమేష్, పల్లపు శ్రీనాథ్,పల్చం శివ,చందు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# వార్డులో మౌలిక వసతులను మెరుగుపరుస్తా

**6వ వార్డ్ మెంబర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాచకొండ మహేష్ గౌడ్**

**చౌటుప్పల్ డిసెంబర్ 12(జనంసాక్షి)**
వార్డులో నెలకొన్న సమస్యల పట్ల అవగాహన ఉన్న తనను గెలిపిస్తే మౌలిక వసతులను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తానని స్వాములవారి లింగోటం గ్రామ 6వ వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాచకొండ మహేష్ గౌడ్ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలిసి గ్యాస్ పొయ్యి' గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామ పంచాయతీ నిధులను సక్రమంగా వినియోగించేలా చూస్తూ, వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. తాగునీరు,పారిశుద్ధ్యం, వీధి దీపాలు, యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కోడెం గణేశ్,ఉప్పు నరసింహ,రాచకొండ నరసింహ గౌడ్, రాచకొండ సైదులు గౌడ్,చేవెల్లి మహేష్, రాచకొండ బాలశంకర్ గౌడ్,రాచకొండ సురేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో**

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆకుల శ్రీలత మధుసూదన్**



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి):** మెహర్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆకుల శ్రీలత మధుసూదన్ గ్రామ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని తెలిపారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనపై నమ్మకం ఉంచితే, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. జలాల్పూర్ నుండి మెహర్ నగర్ మధ్యలో గల బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ప్రజల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పిస్తారని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధాప్య పింఛన్లు అందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. మౌలిక వసతుల మెరుగుదల, శుభ్రత, శుద్ధమైన మంచినీటి సదుపాయం, విద్యా, వైద్య రంగాల అభివృద్ధి వంటి అంశాల్లో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నిష్పక్షపాత పరిపాలనతో గ్రామం అభివృద్ధి కోసం శ్రమిస్తానని స్పష్టం చేశారు.

# గ్రామాభివృద్ధికి అంకితభావమే నా ధ్యేయం

**కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి**

**బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మండల రేణమ్మ శంకరయ్య**



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి):**
రామలింగంపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టడం తన జీవిత లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మండల రేణమ్మ శంకరయ్య తెలిపారు. గ్రామ ప్రజలు తనపై నమ్మకంతో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే, గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతానని రేణమ్మ అన్నారు. మౌలిక వసతుల విస్తరణ, సిసి రోడ్లు, తాగునీటి సదుపాయం, విద్యా, వైద్య రంగాల పురోగతి వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం ఇవ్వడం, పారదర్శక పరిపాలనతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. రామలింగంపల్లి అభివృద్ధి కోసం తమకు ఆశీర్వాదంగా కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గ్రామ ప్రజలను కోరారు.

# జగత్ పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇట్టమోని గీతా మహేష్**



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి):** జగత్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఇట్టమోని గీతా మహేష్ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని వెల్లడించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనపై నమ్మకం ఉంచితే, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. జగత్ పల్లి గ్రామంలోని ప్రాధాన్య సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానని తెలిపారు. మౌలిక వసతుల మెరుగుదల, శుభ్రత, శుద్ధమైన మంచినీటి సదుపాయం, విద్యా వైద్య రంగాల అభివృద్ధి వంటి అంశాల్లో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నిష్పక్షపాత పరిపాలనతో గ్రామం అభివృద్ధి కోసం శ్రమిస్తానని ఇట్టమోని గీతా మహేష్ స్పష్టం చేశారు.

# ఎన్నికల విధులకు గైర్హాజరైన ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఈ నెల 11న జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరైన 15 మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తుంగతుర్తి మండలంలో 8 మంది, ఆత్మకూర్ (ఎస్) మండలంలో ఏడుగురు ఉద్యోగులు మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరయ్యారని,అందువల్ల వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.ఎన్నికలను సక్రమంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారికి కేటాయించిన విధులను నిర్వర్తించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల విధులకు ఉత్తర్వులు అందుకున్న వారందరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని

పునరుద్ధరించారు.

# నూతనకల్ మండలంలో ముగిసిన మొదటి విడత ఎన్నికల ప్రక్రియ



గాడుదుల లింగరాజు
య ర్రపహాడ్ బి ర్ ఎస్
























**నూతనకల్ డిసెంబర్ 12**
**( జనం సాక్షి)**
నూతనకల్ మండలంలో గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది మండలంలో మొత్తం 17 గ్రామపంచాయతీలకు గాను కాంగ్రెస్ 6,రెబల్ కాంగ్రెస్ (మిత్రపక్షాలు) 1, బిఆర్ఎస్ 9, సిపిఐ(ఎం)1 స్థానాలను కైవసం చేసుకున్నారు.

**మండలములో గెలుపొందిన సర్పంచ్ ల వివరాలు**
నూతనకల్– మహేశ్వరం మల్లికార్జున్ బిఆర్ఎస్ పార్టీ ఎర్ర పహాడ్ –గాడుదుల లింగరాజు యాదవ్ బిఆర్ఎస్ ,దీర్శనపల్లి –పాండవుల లింగన్న కాంగ్రెస్ ,
పెదనెమిల–సురకంటి లావణ్య మధు బిఆర్ఎస్, బికుమల్ల –రామ సహాయం మమత అనుపమ్ రెడ్డి కాంగ్రెస్ , మాచినపల్లి –గుగులోతు కోటేష్ టిఆర్ఎస్, లింగంపల్లి –మాదాసు చిన్న వెంకన్న బీఆర్ఎస్ పార్టీ , మిర్యాల –అనంతుల శ్రీనివాస్ కాంగ్రెస్
చిల్పకుంట్ల –అంజపల్లి నర్సమ్మ లక్ష్మయ్య సిపిఐ(ఎం) వెంకేపల్లి –ఇమ్మడి జయ కుమార్ కాంగ్రెస్ .(మిత్ర పక్షాలు బలపరిచిన)
యడవల్లి –జటంగి కృష్ణ బి ఆర్ ఎస్ , తాళ్ల సింగారం –జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ కాంగ్రెస్ , టీ క్యా తండా – స్వతంత్ర అభ్యర్థి లావుద్య జ్యోతి సుధాకర్ , బక్క హేమ్లా తండా –గుగులోతు కృష్ణా నాయక్ కాంగ్రెస్ , సోమ్లా తండా– గుగులోతు దీప శంకర్ కాంగ్రెస్ , అలుగునూరు –బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాస నరేందర్ , కొత్త తండా –బానోతు శ్రీను కాంగ్రెస్
శ్రీను కాంగ్రెస్ సాధించారు.




## గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించండి : కుంభం కీర్తి రెడ్డి

**భువనగిరి, డిసెంబర్ 12(జనంసాక్షి)**
భువనగిరి మండలం వివిధ గ్రామ లలో ప్రచారం లో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి ప్రచారం లో పాల్గున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడు తు గ్రామ అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను భారీ మెజారిటీ తో గెల్పించాలి అని పిలపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, కృష్ణ రెడ్డి వివిధ గ్రామ ల సర్పంచ్ అభ్యర్థులు పాల్గున్నారు.







## ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించాండి

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భుక్య సునీత రమేష్ నాయక్ ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

**భువనగిరి రూరల్, డిసెంబర్ 12 (జనంసాక్షి):**
భువనగిరి మండలం రెడ్డి నాయక్ తండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ముఖ్య సునీత రమేష్ నాయక్ ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో మీట్ తండా, పాత రెడ్డి నాయక్ తండ, మిషన్ తండా లలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో గిరిజనులు ఎస్సీలు ఆదివాసులను ఆర్థికంగా బలోపేతం చేయడం కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి గ్రామంలో పేదవాళ్లకు ఇండ్ల నిర్మాణం చేయించడం, ప్రభుత్వపరంగా అనేక రుణాలు ఇప్పించి పేదవాళ్ళను ఆర్థికంగా బలోపేతం చేయడం కొరకు ఇందిరమ్మ చేసిన కృషిని ఈనాటి వారు కూడా గిరిజనులు మరోవద్దని అదే బాటలో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయటం కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేయడం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ప్రతి ఇంటికి ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ ఇవ్వడం, నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఐదు లక్షల రూపాయలతో ఎన్నో నిర్మాణం చేయించడం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయలతో పేదవాడికి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించడం 500 వంటింటి గ్యాస్ సిలిండర్ ఇవ్వడం అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుంది. ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రెడ్డి నాయక్ తండ గ్రామంలో నూతనంగా 23 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం,హెచ్ఎండి ఫండ్ ద్వారా 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు మురికి కాల్వలు నిర్మించడం, ముఖ్యంగా రెడ్డి నాయక్ తండ అనాజిపురం గ్రామ మధ్యలో రావి పహాడ్ వద్ద 16 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించడం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూఖ్య సునీత రమేష్ నాయక్ ఉంగరం గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.